www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 203 శనివారం, ఏప్రిల్ 18, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## మనస్సాక్షిగా మహిళా బిల్లుకు
# మద్దతు ఇవ్వండి

**● మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం ● మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం ● ఎంపిలంలకు ప్రధాని మోడీ పిలుపు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి.

మిగతా2లో...

## 2023లోనే ఆమోదించిన బిల్లును
# అమలు చేయండి

**లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి**

**ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు**

**ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం**

**బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య**

**చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు**

**రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట

మిగతా2లో...

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా...

**ఉత్తరాది, దక్షిణది పేరుతో విషం చిమ్ముతున్నారు**

**కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**




## సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

**- విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేసీసీ చైర్మన్ సతీష్ రెడ్డి**

**- సిఎండితో చర్చలకు ఆదేశించిన డిప్యూటీ సీఎం**



**హైదరాబాద్,ఏప్రిల్ 17 :** ట్రాన్స్కో సీఎం డి తో మా సమస్యల పై చర్చించేందుకు డిప్యూటీ సీఎం ఆదేశించిన నేపథ్యంలో వెంటనే సమ్మె విరమించాలని నిర్ణయించినట్టు ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉదయం హైదరాబాదులోని ప్రజా భవన్ లో ఆర్టిజన్ల జేఏసీ నాయకులు డిప్యూటీ సీఎంతో సమావేశమయ్యారు. తమ సమస్యల పట్ల సాను కూలంగా స్పందించి ఉన్నతాధికారులతో చర్చలకు అనుమతించిన డిప్యూటీ సీఎంకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆర్టిజన్ల జేఏసీ కన్వీనర్ సాయిలు ప్రకటించారు.

మిగతా2లో...

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం


**- లోయలో పడ్డ వ్యాన్: పదిమంది దుర్మరణం**




## ప్రపంచానికి ఇరాన్
# శుభవార్త

**●హోర్ముజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన**

**●ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు**



**టెహ్రాన్,ఏప్రిల్ 17 :** ప్రపంచా నికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటిం చింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి.

మిగతా2లో...

## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

**కిషన్ రెడ్డిని కోరిన మంత్రి పొన్నం**

**లోక్‌సభలో మాట్లాడిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేం**

**మంత్రి పొన్నం లేఖపై డిజిపి శివధర్ రెడ్డి స్పష్టీకరణ**




## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

**● కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సిఎం ● మరోమారు మండిపడ్డ హరీష్ రావు**



**హైదరాబాద్,ఏప్రిల్ 17 :** సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించు కున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది అమాయక కార్మికు లు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుం బాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ..

మిగతా2లో...




## వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

**131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం**

**అనుకూలంగా 278..వ్యతిరేకంగా 211 ఓట్లు**

**రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు**

**ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి**

**ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం**

## 30లక్షలకు పైగా ధాన్యం
# సేకరణ చేపట్టండి

**కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** 2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరిం చారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి

మిగతా2లో...

# మనసాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నింటినీ నివృత్తి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానించడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలనుకున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అకస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా–ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మూడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు.

యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదలలేదని హరీశ్‌రావు తెలిపారు. తూతూ మంత్రంగా ఎండీని అరెస్టు చేయడం, వెంటనే ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేలా పరోక్షంగా సహకరించడం చూస్తుంటే.. ప్రభుత్వానికి, కంపెనీ యాజమాన్యానికి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అర్థం అవుతూనే ఉందన్నారు. ఆనాడు మృతదేహాల సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం, పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులతో సంబంధం లేకుండా ప్రతి బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

**చెన్నై,ఏప్రిల్ 17 :** తమిళనాడులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ లోయలో పడ్డ ఘటనలో 10 మంది చనిపోగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పరై ఘాట్ రోడ్డులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి లోయలో పడిపోయింది. పైనుంచి కిందపడ్డంతో వ్యాన్ నుజ్జునుజ్జయింది. వ్యానులో ఉన్న పది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు 10 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. ఒక్కసారిగా అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి.

# 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

భంగం కలిగించే పోస్టులు ఎలా పెడతారని న్యాయస్థానం ప్రశ్నించింది. వాక్ స్వాతంత్రం, ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

# తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

**హైదరాబాద్,ఏప్రిల్ 17 :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్–పాకిస్తాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ.. బ్రిటీష్ వాళ్లు చేసిన భారత్– పాకిస్తాన్ విభజనకంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరే చేశారంటూ ఎంపీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి.

# రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా...

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

# సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు ప్రజలను మెప్పించే పనులు చేయాలి, సమ్మెపై బ్యాన్ ఉన్నదని తెలిసి, వేసవిలో విద్యుత్తు డిమాండ్ పీక్ స్థాయిలో ఉంటుంది ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరైనది కాదని డిప్యూటీ సీఎం తెలిపారు. చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ఆర్టిజన్ల సమస్యలపై మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. విద్యుత్ సంఘాల నేతలు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వం చర్చలు చేస్తుంది, వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు పోతుందని జేఏసీ నాయకులకు డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆర్థిక భారం లేకుండా మానవీయ కోణంలో పరిష్కరించగలిగే సమస్యలపై ఆర్టిజన్ల జేఏసీతో ట్రాన్స్కో సిఎండి చర్చలు జరుపుతారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. చర్చల్లో ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిజన్ల కో చైర్మన్లు చంద్రారెడ్డి, శ్రీధర్ గౌడ్, చందర్ సింగ్ ఠాకూర్, వైస్ చైర్మన్ సంతోష్, కోశాధికారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వీ వ్యాఖ్యలు పార్లమెంట్ ముందు ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు పట్టుకుని బైఠాయించారు. తెలంగాణ ఏర్పాటును భారత్ – పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ భాజపా ఎంపీ తేజస్వీ సూర్య లోక్‌సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని అవమానించవద్దని ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా కూడా ఎంపీలు నినాదాలు చేశారు. ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, వేం నరేందర రెడ్డి, కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి మండలంలో ఉపాధ్యాయుల నిరసనకు గొప్ప స్పందన



**బాలానగర్ ఏప్రిల్ 18 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా టిజిఈజేఏసీ మరియు టిఏపిఆర్పిఏ పిలుపు మేరకు కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు శాంతియుత నిరసన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భాగంగా ఉపాధ్యాయులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎస్ టి ఓ కార్యాలయం వద్ద జరిగిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని ఐక్యతను చాటారు. తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం వారు గళమెత్తారు. నిరసన కార్యక్రమం మొత్తం క్రమశిక్షణతో, శాంతియుతంగా కొనసాగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కూడా అవసరమైతే మరింత తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా పాల్గొన్న ప్రతి ఉపాధ్యాయ మిత్రునికి, మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ మండల కమిటీ హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేసింది. ఐక్యతే శక్తి ఉపాధ్యాయుల గళం వినిపించే వరకు పోరాటం కొనసాగుతుంది.

# మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 51వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు....



**బాలానగర్ ఏప్రిల్ 18 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం భారతదేశ మాజీ రాష్ట్రపతి, మహనీయ విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ 51వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన అపార సేవలను స్మరించుకున్నారు. ఒక గొప్ప ఉపాధ్యాయుడిగా ప్రారంభమై, భారత ఉపరాష్ట్రపతి మరియు రాష్ట్రపతిగా ఉన్నత స్థానాలను అలంకరించిన ఆయన జీవితం అందరికీ ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు. సమాజానికి మంచి చేయడం, విలువలతో జీవించడం ఆయన చూపిన మార్గమని, ఆ ఆదర్శాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూర్తి, వెంకటేశ్వర్లు, రత్నరావు, రవి, ప్రసాద్, నరేష్ కుమార్, ఉపాధ్యాయులు ప్రదీప్, గీత, సుమతి, డేవిడ్, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, బిక్షపతి గౌడ్, కవిత, మురళీ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ వర్ధంతి సందర్భంగా విద్యార్థులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై మహనీయునికి నివాళులు అర్పించడం విశేషం అని పేర్కొన్నారు.

# తొమ్మిదేళ్ల బాలికను రక్షించిన సాహసవంతులకు నగర సీపీ సజ్జనర్ సన్మానం





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 17 (పీపుల్స్ న్యూస్) :** తొమ్మిదేళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న నిందితుడిని సాహసోపేతంగా అడ్డుకుని, పోలీసులకు అప్పగించిన ముగ్గురు పౌరులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ప్రత్యేకంగా అభినందించారు. బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం సెజల్, గణపతి, కాశీనాథ్‌ల ను ఆయన ఘనంగా సన్మానించి.. వారికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డును అందజేశారు. ఈ నెల 14న సెజల్ తన స్నేహితుడు గణపతితో కలిసి యూసుఫ్‌గూడ నుండి మాదాపూర్ వైపు బైక్‌పై వెళ్తుండగా, జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10 సమీపంలో ఒక వ్యక్తి చిన్నారితో అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని గమనించారు. ఆ చిన్నారి కళ్లలో భయాన్ని చూసి చలించిపోయిన వారు, తక్షణమే స్పందించి అటుగా వెళ్తున్న కాశీనాథ్, శ్రీ నారాయణల సాయంతో నిందితుడిని అడ్డుకున్నారు. బాలికను సురక్షితంగా రక్షించడమే కాకుండా, డయల్ 100కు సమాచారం అందించి నిందితుడిని పోలీసులకు పట్టించారు. పోలీసుల విచారణలో నిందితుడు యూసఫ్ గూడకు చెందిన జావీద్ అనే వ్యక్తిగా తేలింది. బాలిక తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లిన సమయంలో, ఆ చిన్నారికి ఐస్‌క్రీమ్ కొనిస్తానని మభ్యపెట్టి తన బైక్‌పై తీసుకెళ్లి లైంగిక వేధింపులకు గురిచేసినట్లు నిర్ధారణ అయ్యింది. నిందితుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా నగర సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. సమయస్ఫూర్తితో, సామాజిక బాధ్యతతో వ్యవహరించిన ఈ యువతను కొనియాడారు. వీరి సాహసం సమాజానికి ఒక గొప్ప సందేశమని, మహిళలు, చిన్నారుల రక్షణలో పౌరులు ఇలాగే అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను అరికట్టవచ్చు అని ఆయన అన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు ఎంత కృషి చేసినా, పౌర చైతన్యం తోడైనప్పుడే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ ప్రజా పోలీస్ గా మారాలని పిలుపునిచ్చారు. ఇటీవల గోల్కొండ ప్రాంతంలో మహమ్మద్ ఫిరోజ్ అనే వ్యక్తి ఇలాగే ఎనిమిదేళ్ల బాలికను రక్షించిన ఉదంతాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో ఏదైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు భయపడకుండా వెంటనే డయల్ 100 కి ఫోన్ కాల్ గానీ, హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నెంబర్ 94906 16555 కి సమాచారం అందించి, బాధ్యతాయుతమైన పౌరులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రమేష్, జూబ్లీహిల్స్ ఎస్సై సోమ శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభావంతులైన ఇంటర్ విద్యార్థులకు ఘన సన్మానం

**-- పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: బాలానగర్ సిఐ నర్సింహా రాజు...**





**బాలానగర్ ఏప్రిల్ 18 ( పీపుల్స్ న్యూస్):**ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీసులు ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలానగర్ సీఐ నర్సింహరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జి. లక్ష్మి నిత్యానంద్ గౌడ్ (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, కూకట్ పల్లి), బి. ఎస్. సాత్విక్ (నారాయణ జూనియర్ కాలేజ్, కూకట్ పల్లి), ఒమేరా మెహ్రీన్ (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, కూకట్ పల్లి), పూజిత (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, హబ్సిగూడ), షైక్ సానియా సభహ్ (ఫిజిక్స్ వాలా జూనియర్ కాలేజ్), ఎమ్. అక్షర (శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, మియాపూర్) లను శాలువాలతో సత్కరించి, మొమెంటో అందజేసి, వారి భవిష్యత్ అవసరాల కోసం నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడం ద్వారా సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.
-- పోటీ ప్రపంచంలో నెగ్గాలి: ఎస్ఐ సరిత రెడ్డి
అనంతరం ఎస్ఐ సరిత రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు చెడు అలవాట్లకు, ఆకర్షణలకు లోనుకాకుండా కేవలం భవిష్యత్తుపైనే దృష్టి సారించాలని కోరారు. "పూర్వం చదువుకోవడానికి సరైన వసతులు ఉండేవి కావు కానీ నేడు పరిస్థితులు మారాయి. తమకు తిండి లేకపోయినా పర్వాలేదు కానీ, పిల్లలకు నాణ్యమైన చదువు అందాలని తల్లిదండ్రులు తపన పడుతున్నారు. వారి కష్టాన్ని వృధా చేయకుండా ప్రభుత్వ, కార్పొరేట్ రంగాల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించాలి" అని ఆయన హితవు పలికారు.
పోలీస్ శాఖ తరపున జరిగిన ఈ అభినందన కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు సరిత రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య పలువురు పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# మొదటి 10 నిమిషాల్లో సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించవచ్చు.

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 17 (పీపుల్స్ న్యూస్) :** గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో మొదటి 10 నిమిషాల్లో సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించవచ్చని హైదరాబాద్ ట్రాఫిక్ డి.సి.పి-2 కాజల్ సింగ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గోల్కొండ జోన్ ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణలో గోషామహల్‌లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లో రోడ్డు భద్రత , "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మొదటి 60 నిమిషాలను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని, ఆ సమయంలో బాధితులకు అందించే వైద్యం ప్రాణాలను కాపాడటంలో అత్యంత కీలకమని వివరించారు. ప్రమాద బాధితులను ఆదుకునే వ్యక్తులను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రహ్-వీర్" (గుడ్ సమరిటన్) పథకం గురించి డి.సి.పి వివరించారు. ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి ?25,000 నగదు బహుమతి , ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.







ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. అంబులెన్స్ డ్రైవర్లు, వాలంటీర్లు , సామాన్య పౌరులకు ప్రాథమిక చికిత్స పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి సి. వేణుగోపాల్ రెడ్డి, గోల్కొండ జోన్ ట్రాఫిక్ ఏ.సి.పి డి. ధనలక్ష్మి, గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజు, అదనపు ఇన్‌స్పెక్టర్ కె.ఎన్. ప్రసాద్ వర్మ, ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు (టోలిచౌకి), కె. రాజేంద్ర ప్రసాద్ (కులసుంపురా), టి.టి.ఐ ఇన్‌ఛార్జ్ ఆర్.ఐ భాస్కర్ , సిబ్బంది పాల్గొన్నారు. వీరితో పాటు కేర్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సనా వైద్య బృందం పాల్గొని ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించారు.

# ప్రమాదం జరిగిన వెంటనే మొదటి 60 నిమిషాలు చాలా కీలకం

**హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి జోయెల్ డేవిస్.**







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 17 (పీపుల్స్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో "గోల్డెన్ అవర్" అనేది ప్రమాదం జరిగిన వెంటనే మొదటి 60 నిమిషాలు చాలా కీలకం అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి జోయెల్ డేవిస్ అన్నారు. అరైవ్ అలైవ్ క్యాంపెయిన్" ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో ప్రచారంలో భాగంగా శుక్రవారం జూబ్లీహిల్స్ జోన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ లో అంబులెన్స్ డ్రైవర్స్, వాలంటీర్స్ , కమ్యూనిటీ మెంబెర్స్ మరియు ఇతరులకు రోడ్డు ప్రమాదంలో "గోల్డెన్ అవర్" దాని ప్రాముఖ్యత ట్రాఫిక్ నియమాలు డ రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి జోయెల్ డేవిస్ ముఖ్య అతిథిగా హాజరై గోల్డెన్ అవర్ గురించి మాట్లాడుతూ ఈ సమయంలో సత్వర వైద్య చికిత్స తీవ్రమైన రక్త స్రావాన్ని, మరణాన్ని నివారించడానికి మరియు దీర్ఘకాలిక వైకల్యాన్ని తగ్గించడానికి అత్యధిక అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. వేగవంతమైన ప్రతిస్పందనకు ప్రాధాన్యత ఇస్తుంది. గుండె ఆగిపోవడం వంటి కొన్ని సందర్భాల్లో, ఈ సమయ వ్యవధి మరింత తక్కువగా ఉంటుందన్నారు. దీనిని "స్వర్ణ 10 నిమిషాలు" అని పిలుస్తారన్నారు. సీపీఆర్ ద్వారా ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చు. గోల్డెన్ అవర్ లో బాధితులకు అందించాల్సిన ప్రథమ చికిత్స గురించి ఆటో / క్యాబ్ / బస్సు డ్రైవర్లకు/యువతకు ట్రైనింగ్ ఇచ్చి బాధితుల ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు. తీవ్రమైన ప్రమాదం జరిగిన తర్వాత మొదటి కీలక గంట అయిన "గోల్డెన్ అవర్"లో రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసిన వ్యక్తులకు భారత ప్రభుత్వ/ రాష్ట్ర ప్రభుత్వం 'రాహ్-వీర్' (మంచి సమారిటన్) పథకం ద్వారా ?25,000 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందిస్తుందన్నారు. రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్యమైన రూల్స్ గురించి తెలియజేశారు. రోడ్ పై మన భద్రతతో పాటు ఇతరుల భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన ఆవశ్యకత గురించి ఆయన వారికి అవగాహన కల్పించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్-2) కాజల్ సింగ్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు ఎప్పుడు కూడా అప్రమత్తతో ఉండాలన్నారు. నిర్లక్ష్యం డ్రైవింగ్ , మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయరాదన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ అనేది ఒక చురుకైన, సురక్షితమైన డ్రైవింగ్ వ్యూహం, ఇది ప్రమాదాలను ముందుగానే ఊహించడం, అప్రమత్తంగా ఉండటం , మీ వాహనం చుట్టూ ఉన్న స్థలాన్ని గమనించడం ద్వారా ప్రమాదాలను చురుకుగా నిరోధించడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రశాంతంగా ఉండటం, వేగాన్ని నిర్వహించడం , ప్రతికూల పరిస్థితులకు లేదా ఇతరుల తప్పులకు సర్దుబాటు చేయడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించడం ఉంటుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్-2) సి.వేణుగోపాల్ రెడ్డి, ఏసిపి ట్రాఫిక్ జూబ్లీహిల్స్ జోన్ కె.హరి ప్రసాద్-, జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవీందర్, బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ , ఇతర పోలీస్ సిబ్బంది తో పాటు అపోలో ఆసుపత్రి ప్రొఫెసర్ డా. విశ్వేశ్వర్ రెడ్డి, సీనియర్ కాన్సులేట్ డా. సౌజన్య , టి.టి.ఐ . సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి.




**హైదరాబాద్,ఏప్రిల్ 17 (పీపుల్స్ న్యూస్) :**
రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో తన అధికార నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి మర్యాద పూర్వకంగా కలిశారు.

# మంగ్లీ కేసులో కీలక పరిణామం - ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన రమావత్ మధు



**హైదరాబాద్:** రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరుతో అమాయక ప్రజలను బురిడీ కొట్టించి, రూ.కోట్లలో మోసగించిన నిందితుడు రమావత్? మధును సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుభక్షేత్ర వెంచర్ పేరుతో 31 మంది వద్ద రూ.6.58 కోట్లు వసూలు చేసిన కేసులో మధు నిందితుడిగా ఉన్నాడు. గతేడాది నల్గొండ జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లో నమోదైన గోకులానంద ఇన్?ఫ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మోసం కేసులోనూ రమావత్? మధునే కీలక నిందితుడు. ఈవోడబ్ల్యూలో నమోదైన కేసు వివరాల ప్రకారం : సంగారెడ్డి జిల్లా పటాన్?చెరు జేపీ కాలనీకి చెందిన కత్రిక సంతోశ్ (33) అనే వ్యక్తి వ్యాపారి. అతనికి ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన బండి శివకుమార్, సంగారెడ్డికి చెందిన రమావత్ మధు, రమావత్ సక్రులు పరిచయమయ్యారు. ఈ ముగ్గురూ కలిసి సంయక్తంగా ఓ పెట్టుబడి పథకాన్ని ప్రారంభిస్తున్నట్లుగా ప్రచారం మొదలుపెట్టారు. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని దామరగిద్ద గ్రామంలో 16 ఎకరాల్లో శుభక్షేత్ర వెంచర్ ప్రారంభిస్తున్నట్లు అందరికీ వివరించేవారు. ఇదే పేరుతో మియాపూర్‌లో ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ స్కీమ్?లో భాగంగా ఎవరైనా రూ.5 లక్షలు, అంతకంటే ఎక్కువ డబ్బు కడితే తాము ప్రారంభించే వెంచర్‌లో 102 చదరపు గజాల స్థలాన్ని రిజిస్టర్ చేస్తామని, అదనంగా రూ.5 లక్షల ఇన్సూరెన్స్?తో పాటు 42 నెలల పాటు రూ.25 వేల చొప్పున చెల్లిస్తామని చెప్పారు. వారు చెప్పిందంతా నిజమేనని భావించిన కత్రిక సంతోశ్ సెప్టెంబర్ 2025లో రూ.5 లక్షలు చెల్లించాడు. అతడిలాగే మరో 33 మంది మొత్తం రూ.6.58 కోట్లు కట్టారు. ఈ ఘటన జరిగి దాదాపు ఆరు నెలలు గడిచినప్పటికీ శివకుమార్, మధు, సక్రు ప్లాట్లను మాత్రం రిజిస్టర్ చేయలేదు. నెలవారీగా ఇవ్వాల్సిన రూ.25 వేలు చెల్లించడం లేదు. దీనిపై ప్రశ్నించగా ఆఫీసు దగ్గర బౌన్సర్లను పెట్టి బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో తాము మోసపోయామని గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. సింగర్ మంగ్లీపైనా కేసు : తాజాగా పంబెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో తాము జాగుట్ట పోలీస్ స్టేషన్‌లో న్యాయవాది సింగపోగు సుబ్బారావు ఫిర్యాదుతో నమోదైన కేసులోనూ రమావత్ మధు నిందితుడిగా ఉన్నారు. ప్రముఖ గాయని మంగ్లీ, రమావత్ మధు, శైలజా చౌహాన్, భరత్ చౌహాన్, శివ తదితరులు 100-150 మంది దగ్గర పెట్టుబడులకు అధిక లాభాల పేరిట రూ.10 కోట్ల వరకూ వసూలు చేశారని సుబ్బారావు మార్చి 27న ఫిర్యాదు చేశారు. పోలీసులు మంగ్లీ సహా మిగిలిన వారిపై కేసులు నమోదు చేశారు. ఇదీ కేసు నేపథ్యం : గోకులనంద ఇన్‌ఫ్రా ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఫ్రాడ్ కేసులో రమావత్? మధు నిందితుడు. తమ సంస్థలో పెట్టుబడులు పెట్టినట్లయితే అధిక లాభాలను ఇప్పిస్తామంటూ దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి రూ.కోట్లలో వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై పీఏపల్లి పోలీస్ స్టేషన్‌లో మధు సహా 9 మందిపై కేసు నమోదైంది. ఇది భారీ మోసం కేసు కావడంతో సీఐడీకి బదిలీ అయ్యింది. తాజాగా నిందితుడు రమావత్ మధును ఈవోడబ్ల్యూ పోలీసులు అరెస్టు చేశారు. ఆఫర్లు చూసి మోసపోవద్దు : రియల్ ఎస్టేట్ రంగంలో ఇలాంటి నమ్మశక్యం కాని ఆఫర్లను చూసి ప్రజలు మోసపోవద్దని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏదైనా వెంచర్?లో పెట్టుబడి పెట్టేముందు చట్టపరమైన అనుమతులు సహా అన్ని వివరాలు సరిచూసుకోవాలని సూచిస్తున్నారు. ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.

# డీలిమిటేషన్‌తో సౌత్ వాయిస్ తగ్గుతుంది



**హైదరాబాద్, ఏప్రిల్ 17:** డీలిమిటేషన్‌పై కేంద్రం వైఖరి కరెక్ట్ కాదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. సీట్లు పెరిగితే ప్రస్తుతం నార్త్ రాష్ట్రాలకు - సౌత్ రాష్ట్రాలకు ఉన్న గ్యాప్ డబుల్ అవుతుందని చెప్పారు. సీట్ల పెంపుపై కమిషన్ వేయాలని. అన్ని రాష్ట్రాల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై అఖిలపక్షం పెట్టాలన్నారు. దేశ భక్తితో కూడిన వైఖరి కాదని... దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర ఇది అంటూ మండిపడ్డారు. నార్త్ రాష్ట్రాల బలంతో శాశ్వతంగా కుర్చీలో కూర్చునే కుట్ర ప్రధాని మోదీ చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ చేసే డీలిమిటేషన్ వల్ల సౌత్ రాష్ట్రాలకు 66 సీట్లు పెరిగితే - నార్త్ రాష్ట్రాలకు 190 సీట్లు దాటుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. 50 శాతం ప్రకారం సీట్ల పెంపు చేస్తే భవిషత్తులో దక్షిణ రాష్ట్రాల అవసరం లేకుండా పోతుందన్నారు. 1970లో ఇందిరా గాంధీ - వాజ్‌పేయి హయాంలో ప్రయత్నం చేసి గొడవ వద్దని వదిలేశారని గుర్తుచేశారు. బీజేపీ చేసే డీలిమిటేషన్ వల్ల సౌత్ రాష్ట్రాలు ప్రత్యేక దేశం కావాలని డిమాండ్ చేసే పరిస్థితి ఉంటుందన్నారు. ఇదే పద్ధతి ఉంటే సౌత్ రాష్ట్రాలు కేవలం ఓట్లు వేయడానికి మాత్రమే అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి జేడీపీ అని లెక్కలు వేస్తున్నారని.. అలా వేసినా అక్కడే లాభం జరిగే అవకాశం ఉంటుందని సాంబశివరావు పేర్కొన్నారు. దక్షిణ రాష్ట్రాల వాయిస్ పూర్తిగా తగ్గుతుందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు మౌనంగా ఉన్నారని... భవిష్యత్తులో సౌత్ రాష్ట్రాలతో కలిసి రావాల్సిందే అని అన్నారు. 2026 జనాభా లెక్కల తర్వాత సీట్ల పెంపు చేస్తామన్న కేంద్రం ఇప్పుడే ఎందుకు హారీబరీ చేస్తోందని ప్రశ్నించారు. మహిళల ఓటు బ్యాంకు కోసం మోదీ కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.

# పార్లమెంట్‌లో టీబీజేపీ ఎంపీల మౌనానికి కారణమేంటి

**హైదరాబాద్, ఏప్రిల్ 17:** పార్లమెంట్‌లో తెలంగాణ పట్ల బీజేపీ విషం చిమ్మిందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ. తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ ప్రధాని నరేంద్ర మోదీ చాలాసార్లు మాట్లాడారని గుర్తు చేశారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య దారుణంగా తెలంగాణ విభజనను అవమానిస్తుంటే టీబీజేపీ ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకి కాబట్టే ఆయన మాట్లాడరని విమర్శిస్తూ.. మిగతా తెలంగాణ ఎంపీలకు ఏమైంది? ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. ఎంపీ తేజస్వి సూర్య మాటలు తెలంగాణనే కాదు రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులని అవమానిచ్చినటు ల్లగా ఉన్నాయని వీరేశం అన్నారు. బీజేపీ సిద్ధాంతం ఇదేనా రాష్ట్ర బీజేపీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే బీజేపీ పార్టీ లైన్ అయితే నెక్స్ట్ వచ్చే ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎంపీ తేజస్వి స్వతహాగా మాట్లాడలేదని.. ఆయన స్వతహాగా మాట్లాడితే బీజేపీ మౌనంగా ఉండరని అన్నారు. బీజేపీ నాయకులు కావాలనే తెలంగాణ రాష్ట్రంపై విమర్శలు చేయించారని ఆరోపించారు. రోజుల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం కోరారు.

# తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాల్లో కొత్త రూల్.. నో హెల్మెట్, నో ఎంట్రీ

**మంచిర్యాల :** తెలంగాణలో 'అరైవ్ అలైవ్' పేరుతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అధికారులు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పోలీసులు.. ఇలా ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించి బైక్ నడపాలని సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నో హెల్మెట్, నో ఎంట్రీని అమలు చేస్తున్నారు.. అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. హెల్మెట్ పెట్టుకోని వారికి ప్రభుత్వ కార్యాలయాల్లోకి అనుమతి లేదంటూ నో హెల్మెట్, నో ఎంట్రీ ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో ఈ కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు.. హెల్మెట్ లేకుండా వస్తే లోపలికి అనుమతించబోమన్నారు. అంతేకాదు పెట్రోల్ బంకుల్లోనూ నో హెల్మెట్, నో పెట్రోల్ బోర్డులు ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణాలను కాపాడుకో వచ్చని పోలీసులు గుర్తు చేస్తున్నారు. మంచిర్యా ల జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో పనిచేసే సిబ్బంది హెల్మెట్ ధరించాలని.. ఒకవేళ లేకుండా వస్తే లోపలికి అనుమతించరని మంచిర్యాల డీసీపీ తెలిపారు. హెల్మెట్ వినియోగం కేవలం ట్రాఫిక్ రూల్గా కాకుండా.. వ్యక్తిగత భద్రతకు ముఖ్యమైనది అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని అధికారుల పిలుపునిచ్చారు. మందమర్రి పోలీసులు కూడా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా.. నో హెల్మెట్ నో ఎంట్రీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పెట్రోలు బంకుల్లో హెల్మెట్ ధరించని వారికి ప్రవేశం నిరాకరిస్తున్నారు. మందమర్రి పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, పెట్రోలు బంకుల్లో ఈ రూల్ అమలు చేస్తున్నారు. పోలీసులు కూడా హెల్మెట్‌లు ధరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఉన్నతాధికారులు కోరుతున్నారు. పోలీసులు హెల్మెట్లు ధరించి బైక్‌లపై ర్యాలీతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కొత్త నిబంధనతో రహదారి భద్రత మెరుగుపడుతుందని భావిస్తున్నారు. ఒక్క మంచిర్యాల జిల్లా మాత్రమే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నో హెల్మెట్ నో ఎంట్రీ రూల్‌కు మంచి స్పందన వస్తోంది.




# తేజస్వీ వ్యాఖ్యలపై ఆందోళనలు - క్షమాపణ చెప్పాలని పార్లమెంట్‌లో డిమాండ్

**హైదరాబాద్ :** పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. తెలంగాణ ఏర్పా టును భారత్- పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య లోక్‌సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ఆందోళనకు దిగారు. ఆయనకు వ్యతిరేకంగా ఎంపీలంతా కలిసికట్టుగా నినాదాలు చేశారు. ఆయన కచ్చితంగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రలో గొప్ప తెలంగాణ ఉద్యమాన్ని అవమానించవద్దని ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వ్యతిరేకంగా కూడా ఎంపీలు గట్టిగా నినాదాలు చేశారు. తొలగిస్తామని స్పీకర్ హామీ : అనంతరం లోక్‌సభలో తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు స్పీకర్‌ను కలిశారు. ఆయన గురువారం లోక్‌సభలో చేసి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. రికార్డులు పరిశీలించి తొలగిస్తామని తమకు హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ ఎంపీలు తెలిపారు. "రాష్ట్ర విభజన జరిగినప్పుడు పెద్దలు సుష్మా స్వరాజ్ గారు లోక్‌సభలో బీజేపీ విపక్షనేతగా ఉండి తెలంగాణకు పూర్తిగా మద్దతునిచ్చారు. ఆ విషయాన్ని బీజేపీ ఎంపీలు మర్చిపోయారా పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టి కాంగ్రెస్, బీజేపీలు పాస్ చేశాయి. ఆ విష యాన్ని తేజస్వీ సూర్య మర్చిపోయారా మలిదశ తెలంగాణ ఉద్యమం జరిగినప్పుడు ఈ తేజస్వీ సూర్య ఇంకా పుట్టనేలేదు. నిజాలు పూర్తి విషయాలు తెలుసుకోకుండా, అవగాహన లేకుండా మాట్లాడాడు" -రామసహాయం రఘురామిరెడ్డి, ఖమ్మం ఎంపీ"తేజస్వీ సూర్య తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశాం. పాకిస్తాన్?- ఇండియాతో పోల్చడం పట్ల ఆయనపై చర్యలు కూడా తీసుకోవాలని కోరాం. తెలంగాణ బీజేపీ ఎంపీలు తేజస్వీని కనీసం ఈ అంశంపై వివరణ కూడా అడగలేదు. వాళ్లు కూడా క్షమాపణలు చెప్పాల్సిందే" -చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీబీజేపీ ఆఫీస్‌ను ముట్టడించిన బీఆర్?ఎస్వీ : మరోవైపు తేజస్వీ సూర్య వ్యాఖ్యలను బీజేపీ ఖండించకపోవడాన్ని బీఆర్ఎస్ నేతలు తప్పుపట్టారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయా న్ని బీఆర్ఎస్వీ నేతలు ముట్టడించారు. తేజస్వి వ్యాఖ్యలకు నిరసనగా ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. తేజస్వి వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో బీజేవైఎం కార్యకర్త లు రావడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో బీఆర్ఎస్వీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. కిషన్ రెడ్డి స్పీకర్‌ను ఒప్పించాలి : తెలంగాణను అవమాన పరిచేట ట్లు నిన్న తేజస్వీ సూర్య పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలిగించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకుని స్పీకర్‌ను ఒప్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. తాను ఇప్పటికే స్పీకర్‌కు లేఖ కూడా రాశానని పేర్కొన్న ఆయన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలిగించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు చేయకుండా తేజస్వీ సూర్యకు సూచించాలని కోరారు. తేజస్వీపై చర్యలు తీసుకోవాలి : పదే పదే బీజేపీ అధిష్ఠానం తెలంగాణపై వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తోందని ఆచార్య కోదండరామ్ అన్నారు. తేజస్వీ సూర్యపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. నిన్న లోక్‌సభలో తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలగించాలని అన్నారు. జనాభా లెక్కల ప్రకా రం డీలిమిటేషన్ చేస్తామంటున్నారని 2011 లెక్కల ప్రకారం చేస్తారో లేదా ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.




# ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో బాంబు కలకలం.. భయాందోళనలో ప్రయాణికులు..



**హైదరాబాద్, ఏప్రిల్ 17 :** హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మెట్రో స్టేషన్లలో ఒకటైన ఉప్పల్ మెట్రో స్టేషన్‌కు ) శుక్రవారం) బాంబు బెదిరింపు వచ్చింది. ఈ ఘటన భాగ్యనగరంలో తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి వచ్చిన బెదిరింపు కాల్‌తో పోలీసులు, మెట్రో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఈ విషయం తెలిసి ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏం జరిగిందంటే..?సాధారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఉప్పల్ మెట్రో స్టేషన్ వేలాది మంది ప్రయాణికులతో కిటకిటలాడుతుంటుంది. ఈ క్రమంలోనే పోలీసు కంట్రోల్ రూంకు ఓ అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఉప్పల్ మెట్రో స్టేషన్ ఆవరణలో బాంబు పెట్టామని, అది కాసేపట్లో పేలిపోతుందని ఆగంతకుడు బెదిరించాడు. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా మెట్రో సెక్యూరిటీ విభాగం ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన ప్రత్యేక బలగాలు స్టేషన్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. రంగంలోకి బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్. బెదిరింపు కాల్ వచ్చిన వెంటనే బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ స్టేషన్‌కు చేరుకున్నాయి. స్టేషన్ లోపల ఉన్న డస్ట్ బిన్లు, పార్కింగ్ ఏరియా, టికెట్ కౌంటర్ల వద్ద నిశితంగా తనిఖీలు చేపట్టారు. భద్రతా కారణాల దృష్ట్యా, స్టేషన్లో ఉన్న ప్రయాణికులను వెంటనే బయటకు పంపించివేశారు. కాసేపు మెట్రో రైళ్ల రాకపోకలను కూడా నిలిపివేసినట్లు సమాచారం. అనుమానాస్పద బ్యాగులు లేదా వస్తువుల కోసం ప్రతి అంగుళాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ప్రత్యేక బలగాల ప్రాథమిక తనిఖీల అనంతరం స్టేషన్‌లో ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది ఫేక్ కాల్‌గా పోలీసులు నిర్ధారించారు. నగరంలో భయాందోళనలు సృష్టించేందుకు ఎవరో కావాలనే ఇలాంటి తప్పుడు సమాచారం ఇచ్చి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.


# సూర్యాపేటలో కదం తొక్కిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు




**సూర్యాపేట, ఏప్రిల్ 17 :** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసి తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అదికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నల్లబ్యాడ్జీలు ధరించి మండుటెండను సైతం లెక్క చేయకుండా మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఇ జేఏసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు, ప్రోగ్రాం కన్వీనర్ మట్టపల్లి రాధాకృష్ణ, టీజీఈ జేఏసి జిల్లా చైర్మన్ ఎస్.కె.జానిమియా, సెక్రటరీ జనరల్ భూపాల్, అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగెళ్ల జితెందర్ రెడ్డి మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# భగ్గుమంటున్న భానుడు వచ్చే 6 రోజులు బీ కేర్‌ఫుల్ ఈ జాగ్రత్తలు పక్కా

**హైదరాబాద్** రాష్ట్రంలో మండుతున్న ఎండలతో వాతా వరణం నిప్పుల కొలిమిగా మారింది. ఎండ వేడిమితో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండల తీవ్రత క్రమంగా పెరగడంతో బుధ, గురువారం పలు జిల్లాల్లో వడగాలులు నమోదయ్యాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లాలకు తక్షణ చర్యలకు ఆదేశాలను జారీ చేసింది. జిల్లా కలెక్టర్లను నోడల్ ఆఫీస ర్లుగా నియమిస్తూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.దానకిశోర్ ఆదేశాలు జారీచేశారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్/ురపాలక/నగ రపాలక, మిషన్ భగీరథ, అగ్నిమాపక, కార్మిక తదితర శాఖల ఆధ్వర్యంలో ఉపశమన చర్యలు చేపట్టాలని ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు జారీచేశారు. ఐదు రోజులుగా పెరుగు తున్న ఉష్ణోగ్రతలకు ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, నల్గొండ జిల్లాల్లో వడగాలులతో, సంబంధిత రుగ్మతలతో 10 మందికిపైగా మృత్యువాత పడ్డారు. రానున్న 6 రోజులు మరింత అధిక ఉష్ణోగ్రతలు నమోద య్యేందుకు అవకాశాలున్నాయనే అధికారుల సూచనల నేపథ్యంలో మధ్యాహ్న సమయంలో వీలైనంతవరకు నీడలో ఉండాలని, బయటకు రావొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు వేడిగాలులు(హీట్‌వేవ్స్) వీచే అవకాశాలున్నాయని తప్పనిసరై బయటకువెళితే తలకు కర్చీఫ్ ధరించాలని, చలువ కళ్లజోళ్లు పెట్టుకోవాలని, తరచూ నీళ్లు/మజ్జిగ తాగుతుండాలని వైద్యులు సూచిస్తున్నారురెండు రోజులు వేడిగాలుల ం(హీట్‌వేవ్స్) నమోదైన ప్రాంతాలను 'రెడ్'అలెర్ట్ జోన్లుగా పరిగణించాలని నిర్ణయిం చారు. ఈ ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకునేవిధంగా ప్రభుత్వ శాఖలు దృష్టికే ంద్రీకరించాల్సి ఉంటుంది. ప్రధానంగా పాఠశాలల పనివేళలు కుదించాలి. లేదా తరగతులను రద్దు చేయడం ఉత్తమం. విద్యార్థులు సమయానికి నీళ్లు తాగేలా విద్యాలయాల్లో నీటి గంటలు కొట్టాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, చల్లదనం విషయంలో చర్యలు తీసుకునేవిధంగా విద్యాశాఖను అప్రమత్తం చేయాలని విపత్తుల నిర్వహణశాఖ కలెక్టర్లను ఆదేశించింది. దీంతోపాటు పలు చర్యలను సూచించింది. పలుచోట్ల కూలింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలి. బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో షెడ్లను నిర్మించాలి. వడగాలుల ముప్పున్న ప్రాంతాలు, అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే చోట్ల చలివేంద్రాలు(మంచినీళ్లు), మజ్జిగ పంపిణీని చేపట్టాలి. వడగాలులకు సంబంధించిన కేసులు హాస్పిటల్‌లో నమోదైతే ప్రభుత్వానికి వవెంటనే సమాచారం ఇవ్వాలి. బాధితులకు ఐస్ ప్యాక్స్, కూలర్లు, ఏసీలు కార్మికులు విశ్రాంతి తీసుకునేలా చర్యలు చేపట్టాలి. భవన నిర్మాణాలు, ఇతర నిర్మాణ ప్రదేశాల్లో చల్లని నీళ్లు, నీడ ప్రాంతాలను ఏర్పాటు చేయాలి. వృద్ధులు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు హీట్‌వేవ్స్ బారినపడే ప్రమాదం ఉన్నందున స్త్రీ శిశు సంక్షేమ, వైద్య శాఖ లు అప్రమత్తం కావాలి. వడగాలులు నమోదైన దేవులపల్లి, చింతపల్లి), మెదక్ (కుల్చారం, చేగుంట), నిజామాబాద్ (బాల్కొండ, ముప్కల్), జిల్లాల్లో హీట్ వేవ్స్ నమోదయ్యాయి.




## పవిత్రమైన గుడిలో వారి ప్రస్తావన వద్దు.. వైసీపీపై అయ్యన్న పాత్రుడు సెటైర్లు



**అరకులోయ, ఏప్రిల్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో వెలసిన శ్రీ శాంతామణి దేవి పండుగ వేడుకల్లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. సకుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకు న్న ఆయన, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై అయ్యన్నపాత్రుడు తనదైన శైలిలో స్పందించారు. రాష్ట్ర ఖజానా మొత్తాన్ని కేవలం అమరావతిపైనే ఖర్చు చేస్తున్నారని వైసీపీ చేస్తున్న విమర్శలను స్పీకర్ తోసిపుచ్చారు.అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ..'ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందరి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం. ఇలాంటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో వైసీపీ నేతల గురించి మాట్లాడటం ఇష్టం లేదు. వారి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని అన్నారు.

# ఉత్తరాంధ్రకు మరో భారీ పరిశ్రమ - రూ.8,175 కోట్లతో లిథియం అయాన్ బ్యాటరీ యూనిట్

ఆంధ్రప్రదేశ్‌ను క్లీన్ ఎనర్జీ మ్యాప్‌పై మరింత బలంగా నిలబెట్టే మెగా అడుగు త్వరలోనే పడనుంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ. 8 వేల 175 కోట్ల పెట్టుబడితో లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు కానుంది. వేలాది ఉద్యోగాలు, ప్రపంచస్థాయి సాంకేతికతతో ఈ ప్రాజెక్టు భవిష్యత్ అవసరాలకు శక్తివంతమైన ఆధారంగా నిలవనుంది. ఉత్తరాంధ్ర ప్రాంతం ఇప్పటికే భారీ పెట్టుబడులకు కేంద్రబిందువుగా మారుతున్న తరుణంలో మరో భారీ పరిశ్రమ ఆ ప్రాంతంలో ఏర్పాటు కాను ంది. విశాఖపట్నం, అనకాపల్లి పరిసరాల్లో ఏర్పాటవుతున్న భారీ స్టీల్, ఫార్మా, పెట్రోకెమికల్, ఐటీ ప్రాజెక్టులు ఈ ప్రాంతాన్ని పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నాయి. ఇటీవల ప్రకటించిన డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పోర్ట్ ఆధారిత అభివృద్ధి కార్యక్రమాలు ఉత్తరాంధ్రకు కొత్త ఆర్థిక వేగాన్ని తీసుకొస్తున్నాయి. తాజాగా రాంబిల్లిలో ఏర్పాటు కానున్న లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్ ప్రాంతీయ పారిశ్రామిక అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనుంది.




గ్లోబల్ క్లీన్ ఎనర్జీ తయారీ కేంద్రం: సెల్ నుంచి ప్యాక్, ఎనర్జీ మేనేజ్‌మెంట్ వరకు ఒకే చోట సమగ్ర వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాజెక్టు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందనుంది. ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతున్న సమయంలో ఎనర్జీ స్టోరేజ్ రంగంలో ఈ యూనిట్ కీలక పాత్ర పోషించనుంది. దాదాపు 3వేల మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలు, సరఫరా గొలుసు అభివృద్ధికి దోహదం చేస్తుంది. భవిష్యత్తులో 20 గిగావాట్ అవర్ సామర్థ్యానికి విస్తరణ లక్ష్యంతో ముందుకెళ్తున్న ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రను గ్లోబల్ క్లీన్ ఎనర్జీ తయారీ కేంద్రంగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా అంచనా వేస్తున్నారు.ప్రాజెక్టు మొదటి దశ 2027 జులై నాటికి పూర్తి చేసి వాణిజ్య ఉత్పత్తిలోకి తేవాలన్నది లక్ష్యం. ఈ పరిశ్రమకు సుమారు 300 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ప్రాజెక్టును విస్తరించడం ద్వారా భవిష్యత్తులో 20 గిగావాట్ అవర్ సామర్థ్యం గల ఏసీసీ లిథియం అయాన్ సెల్స్ ఉత్పత్తి, దానికి సమానంగా 20 గిగా వాట్ అవర్ సామర్థ్యం గల బ్యాటరీ ప్యాక్, బెస్ తయారీకి అవసరమైన బ్యాటరీలు ఉత్పత్తి చేయాలన్నది సంస్థ లక్ష్యం. ఈ సంస్థ అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ బ్యాటరీలు, బ్యాటరీ ప్యాక్‌ల తయారీపై ప్రధానంగా దృష్టి పెట్టింది. ఇంధన నిల్వ రంగానికి విస్తరణ: రాబోయే ఇతర ఇంధన నిల్వ సాంకేతికతనూ పరిశీలిస్తోంది. ఈ సంస్థ ఇప్పటికే గుజరాత్ లోని నోయిడా, టెక్సాస్‌లో 14.9 గిగావాట్ సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్‌లను నిర్వహిస్తోంది. అమెరికా, కెనడా, ఇటలీ, తుర్కియే, వియత్నాంతో పాటు 30 దేశాలకు ఎగుమతి చేస్తోంది. 545, 700ల వాట్ పీక్ సోలార్ మాడ్యూల్స్‌ను తయారు చేసే తొలి స్వదేశీ సంస్థలలో ఒకటిగా నిలిచింది. మాడ్యూల్స్ తయారీ నుంచి ఇంధన నిల్వ రంగానికి విస్తరించే లక్ష్యంతో ఏపీలో పరిశ్రమ ఏర్పాటు చేస్తోంది.

# కర్నూలు మార్కెట్‌యార్డులో 'కమీషన్' దందా - గోడలకే పరిమితమైన నిబంధనలు

**కర్నూలు :** వ్యవసాయ మార్కెట్‌కు ఓ రైతు 100 బస్తాల ఉల్లి దిగుబడులను అమ్మకానికి తీసుకొచ్చారు. ఆ బస్తాలను తూకం వేయగా మొత్తం 50 క్వింటాళ్లయింది. ఒక్కో క్వింటా రూ.700 చొప్పున ధర పలికింది. ఇలా ఆ రైతుకు రూ.35 వేలు నగదు వచ్చింది. కానీ మార్కెట్ కమిటీ నిబంధనల ప్రకారం 4 శాతం కమీషన్ రూ.1,400 చెల్లించారు. అలాగే హమాలీల ఖర్చు అధికారికంగా రూ.15.12, అనధికారికంగా మరో రూ.10 కలిపి బస్తాకు మొత్తం రూ.25 లెక్కన రూ.2,500 ఛార్జీలను కమీషన్ ఏజెంట్‌కు చెల్లించారు. అంతేగాక తన నుంచి రూ.1000 పైగా అదనంగా వసూలు చేశారని రైతు వాపోయారు. ఇలా రోజూ కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో అన్నదాతలను నిలువు దోపిడీ చేస్తున్నారు. వాహనం నుంచి సరకు దింపినప్పటి నుంచి వ్యాపారి కొనుగోలు చేసి, తూకం పూర్తయ్యే వరకు అడుగడుగునా రైతు కష్టార్జితాన్ని జలగల్లా పీల్చేస్తున్నారు.

ఏటా రూ.4 కోట్ల మేర అక్రమ వసూళ్లు : ఒక్క కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లోనే రైతుల నుంచి ఇలా అదనపు ఛార్జీల పేరుతో ఏటా రూ.4 కోట్ల వరకు కమీషన్ ఏజెంట్లు అక్రమంగా వసూలు చేస్తూ కార్మికులకు లబ్ధి చేకూరుస్తున్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ-నామ్ విధానంలో పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరగడం లేదు. కమీషన్ ఏజెంట్లు కేవలం తెల్ల కాగితాలపై బిల్లులు వేస్తున్నారు. ఇదే అదనుగా ఛార్జీల పేరుతో రైతుల నుంచి అక్రమంగా దండుకుంటున్నారు. నిత్యం కమీషన్ ఏజెంట్లు ఇష్టానుసారం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నా సరే, మార్కెట్ కమిటీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు, మార్కెట్ కమిటీ పాలకవర్గానికి తెలిసే ఈ దోపిడీ జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు.



గోడలకే పరిమితమైన నిబంధనలు : కర్నూలు వ్యవసాయ విపణిలో మార్కెట్ కమిటీ బైలా 35, రూల్ 73 ప్రకారం రైతులు ఒక బస్తా దిగుబడికి రూ.15.12 ఛార్జీ చెల్లించాలని నిబంధన ఉంది. ఈ మేరకు గోడలపై కూడా రాయించారు. ఇంతకంటే అధికంగా వసూలు చేస్తే మాత్రం రైతులు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని అధికారులు రాయించారు. కానీ ఈ నిబంధనలు గోడలకే పరిమితమయ్యాయి.

ఒక్కో బస్తాకు రూ.40 వరకు ఛార్జీలు : కర్నూలు మార్కెట్‌లో ఒక్కో కమీషన్ ఏజెంట్ ఒక్కో రకంగా రైతుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి మాత్రం ఒక బస్తాకు మార్కెట్ కమిటీ నిబంధనల ప్రకారం రూ.15.12 మాత్రమే వసూలు చేయాలి. కొందరు కమీషన్ ఏజెంట్లు రూ.25, మరికొందరు రూ.30 చొప్పున దండుకుంటున్నారు. అంతేగాక మార్కెట్ మొత్తం మీద 15- 20 మంది కమీషన్ ఏజెంట్లు ఒక్కో బస్తాకు రూ.40 వరకు కూడా ఛార్జీలు వసూలు చేస్తుండటం గమనార్హం. గతేడాది మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరకుపై బస్తాకు రూ.15 చొప్పున అదనంగా వసూళ్లు చేయడం ద్వారా మొత్తం రూ.3.21 కోట్లు అక్రమ గా దండుకున్నారు.

బస్తాల పరిమాణాన్ని తగ్గించి తూకాలు : మార్కెట్‌లో పంటను కొనుగోలు చేసిన వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు హమాలీలకు అనుకూలంగా బస్తాల పరిమాణాన్ని తగ్గించి తూకాలు వేయిస్తున్నారు. మార్కెట్‌లో వేరుసెనగకాయలను గతంలో 40 కిలోల బస్తాల చొప్పున కాటాలు వేసేవారు. కాలక్రమేణా 35 కిలోలకు తగ్గించారు. ప్రస్తుతం 30 కిలోల చొప్పున తూకాలు వేస్తున్నారు. ఇక ఉల్లిని కొందరు వ్యాపారులు 50 కిలోలు, మరికొందరు 45 కిలోల చొప్పున తూకాలు వేయించుకుంటున్నారు. ఏటా ఇలా బస్తాల పరిమాణాన్ని తగ్గించి తూకాలు వేయిస్తుండటం వల్ల బస్తాపై రూ.30 చొప్పున 2.10 లక్షల నుంచి 2.30 లక్షల అదనపు బస్తాలకు రైతులపై రూ.75 లక్షల భారం పడుతోంది.

## విదేశీ పర్యటనకు వైఎస్ జగన్.. సీబీఐ కోర్టు అనుమతి

**అమరావతి, ఏప్రిల్ 17 :** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సీబీఐ కోర్టు ఊరట కల్పించి ంది. వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే ఇందుకు కొన్ని షరతులు విధించింది. ఏప్రిల్ 20 నుంచి మే 15 మధ్య రెండు వారాల పాటు జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ జగన్.. కుటుంబ సభ్యుల తో కలిసి యూకే, యూరోప్ పర్యట నకు వెళ్లడానికి అనుమతి ఇవ్వాలంటూ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు.. షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. లక్ష రూపాయల విలువైన పూచీకత్తు సమర్పించటంతో పాటు గా.. పర్యటన నుంచి తిరిగి వచ్చిన వెంటనే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరు కావాలని సీబీఐ కోర్టు స్పష్టం చేసింది.మరోవైపు అక్రమాస్తుల కేసులో వైఎస్ జగన్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసును సీబీఐ కోర్టు విచారిస్తోంది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ విదేశీ పర్యటనలకు వెళ్లాలంటే సీబీఐ కోర్టు అనుమతి తప్పనిసరి. ఇక జగన్ కుమార్తెలు



లండన్‌లో ఉంటున్నారు. వారిని కలిసేందుకు వెళ్లడం కోసం గతంలోనూ వైఎస్ జగన్ యూకే పర్యటనకు వెళ్లారు. అప్పుడు కూడా సీబీఐ కోర్టు ద్వారా అనుమతి తీసుకుని విదేశీ పర్యటనకు వెళ్లారు.అయితే గతంలో ఓసారి జగన్ విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు సరైన కాంటాక్ట్ నంబర్ ఇవ్వలేదని.. తాము సంప్రది ంచడానికి ప్రయత్నిస్తే అందుబాటులోకి రాలేదని సీబీఐలో.. కోర్టులో పిటిషన్ వేసింది. వైఎ స్ జగన్ ఈమెయిళ్లకు కూడా స్పందించ లేదని. మరోసారి వైఎస్ జగన్ విదేశీ పర్యటన లకు అనుమతి ఇవ్వవద్దంటూ గతంలో కోరింది.

## చెవిరెడ్డి కుటుంబ అవినీతి మట్నత్తాన్నీ త్వరలో బయటపెడతాం.

**తిరుపతి, ఏప్రిల్ 17 ():** తుడా అవినీతి కేసులో వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరోసారి జైలుకెళ్తారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. చెవిరెడ్డి కుటుంబానికి సహకరించిన అధికారులంతా వారం రోజుల్లో సస్పెండ్ అవుతారని తెలిపారు. దొంగ ఓట్లను చేర్పించిన వ్యవహారంలో చెవిరెడ్డికి శిక్ష తప్పదని హెచ్చరించారు.శుక్రవారం) తిరుప తిలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయ విలువల్లేని వ్యక్తి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అని విమర్శలు చేశారు. తండ్రిని అడ్డం పెట్టుకుని కోట్లు సంపాదించారని ఆరోపించారు.చెవిరెడ్డి కుటుంబ అవినీతి మట్నత్తాన్నీ త్వరలోనే బయటపెడతానని పులివర్తి నాని హెచ్చరించారు. మంత్రి నారా లోకేశ్‌ను విమర్శించే అర్హత మోహిత్ రెడ్డికి లేదని ధ్వజమెత్తారు. వెన్నుపోటుకు కేరాఫ్ చెవిరెడ్డి కుటుంబమని విమర్శించారు. భూమన కరుణాకర్ రెడ్డిని, విజయసాయిరెడ్డిని, చివరకు జగన్‌ను కూడా చెవిరెడ్డి వెన్నుపోటు పొడిచారని ఎద్దేవా చేశా



రు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డికు తెలియకుండా లిక్కర్ స్కాంలో రూ.600 కోట్లు చెవిరెడ్డి అవినీతికి పాల్పడ్డారని.. తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. తాను 23నెలలుగా అభివృద్ధిపైనే దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. కక్షపూరిత రాజకీయాలు చేయకూడదని తాను సైలెంట్‌గా ఉన్నానని తెలిపారు. వైఎస్ జగన్.. చెవిరెడ్డి కుటుంబాన్ని దూరం పెట్టారని అన్నారు. తాడేపల్లిలో చెవిరెడ్డికి క్యాబిన్ కూడా లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలపై బహిరంగ చర్చకు రావాలని.. కాణిపాకం ఆలయంలో ప్రమాణానికి సిద్ధం కావాలని ఎమ్మెల్యే పులివర్తి నాని సవాల్ విసిరారు.

# సీఎం చంద్రబాబుపై అనుచిత పోస్టులు.. వారికి హైకోర్టులో చుక్కెదురు

**అమరావతి, ఏప్రిల్ 17 :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పూడి శ్రీహరి, గిరీశ్ కుమార్ రెడ్డిలకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఆదేశాలు ఇచ్చింది.హైకోర్టు ఏం చెప్పిందంటే..వైసీపీ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ పూడి శ్రీహరి, జి. గిరీష్ కుమార్ రెడ్డిలు ముఖ్యమంత్రి చంద్రబాబుపై అభ్యంతరకర పోస్టులు పెట్టారనే ఆరోపణలపై కుప్పం పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. అయితే, గతంలో ఈ కేసును విచారించిన కుప్పం స్థానిక కోర్టు, వారికి రిమాండ్ విధించేందుకు నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కుప్పం కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పోలీసులు వెంటనే ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై అత్యవసరం గా లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ఉన్నత న్యాయస్థానం దాని విచారణకు స్వీకరించింది. రిమాండ్ నిరాకరిస్తూ కుప్పం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను




హైకోర్టు సస్పెండ్ చేసింది. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించేందుకు అనుమతినిస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి వంటి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిత్వ హననానికి పాల్పడటం, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టడంపై పోలీసులు గట్టి వాదనలు వినిపించారు.సోషల్ మీడియా పోస్టులపై పెరిగిన నిఘాగత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో సోషల్ మీడియా వేదికగా రాజకీయ నాయకులపై, ముఖ్యంగా మహిళా నేతలు, ఉన్నత పదవుల్లో ఉన్నవారిపై అసభ్యక రమైన పోస్టులు పెట్టే వారిపై ప్రభుత్వం కఠినం గా వ్యవహరిస్తోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఐటీ చట్టంతో పాటు ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్నారు. వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టులు పెడితే సహించేది లేదని హైకోర్టు కూడా పలు సందర్భాల్లో స్పష్టం చేసింది. పూడి శ్రీహరి, గిరీష్ కుమార్ రెడ్డిలకు రిమాండ్ విధిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోషల్ మీడియాలో రెచ్చిపోయే వారికి ఒక గట్టి హెచ్చరికగా నిలిచింది. ఈ కేసు తదుపరి విచారణలో ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

## ఏపీలో వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారు: ఎమ్మెల్యే గౌతు శిరీష

**అమరావతి, ఏప్రిల్ 17:** మహిళా బిల్లు వేళ వైసీపీ డ్రామాలు చేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష( ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశమంతా మహిళా రిజర్వేషన్ బిల్లుతో సంతోషంగా ఉంటే.. ఏపీలో వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారంటూ మండి పడ్డారు. నిన్నటి వరకు విలన్లుగా ఉన్న జగన్ టీం.. ఇప్పుడు తమ మాటలతో జోకర్లుగా నిరూపించుకుంటున్నారంటూ వ్యాఖ్యానించారు. 2023 ఎన్‌సీఆర్‌బీనివేదికే జగన్ హయాంలోని అరాచకాలకు సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. జగన్ రెడ్డి పాలనలో దక్షిణాది రాష్ట్రాలన్నింటి కంటే ఏపీలోనే నేరాలు, ఘోరాలు అత్యధికమన్నారు. పెద్ద రాష్ట్రాల కంటే ఏపీలోనే మహిళలపై దాడులు ఎక్కువగా జరిగాయని



గణాంకాలు చెబుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.అలాంటి నీచ చరిత్ర వైసీపీది.మాజీ మంత్రి విడుదల రజినీ.. టీడీపీపై విమర్శలు చేసే ముందు గత వైసీపీ హయాంలో జరిగిన నేరాల చిట్టా చూడాలని ఎమ్మెల్యే హితవుపలికారు. జగన్ హయాంలో కులాలు, మతాలకు అతీతంగా ప్రతి వర్గం మీద వైసీపీ దమనకాండ సాగించిందని విమర్శించారు. రాజధాని ఆడబిడ్డలను రోడ్ల మీద ఈడ్చిన చరిత్రను ఆంధ్రరాష్ట్రం ఎన్నటికీ మర్చిపోదన్నారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులను, ముఖ్యం గా మహిళలను ఐదేళ్లపాటు నరకయాతన పెట్టారని ఆరోపించారు. కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్తున్న మహిళలను అడ్డుకుని, కనీసం ఇస్తరాకులు కూడా లేకుండా రోడ్డుపై అన్నం తినేలా చేసిన క్రూరత్వం వైసీపీది అంటూ విరుచుకుపడ్డారు. పాదయాత్ర చేస్తున్న మహిళల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ డ్రోన్ల ద్వారా నిఘా పెట్టిన నీచ చరిత్ర వైసీపీది కాదా అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.వైసీపీ సోషల్ మీడియా వింగ్ ద్వారా తెలుగుదేశం, జనసేన వీరమహిళలపై అత్యంత అశ్లీలమైన, నీచమైన పోస్టులు పెట్టించారని గౌతు శిరీష మండిపడ్డారు. లక్షలాది ఫేక్ అకౌంట్లతో మహిళల మనోభావాలను దెబ్బతీస్తూ, వారిని రాజకీయాల నుంచి తరిమేయాలని చూశారన్నారు. సొంత పార్టీ నాయకురాలైన వైఎస్ షర్మిలమ్మపై కూడా సోషల్ మీడియాలో అసభ్యకర ప్రచారం చేయించిన సంస్కృతి జగన్‌ది అని విమర్శించారు. అక్కా చెల్లెమ్మలు అని మాటలు చెప్పే జగన్ రెడ్డి.. తన సొంత తల్లిని, చెల్లిని గౌరవించలేకపోయారన్నారు.

## జనగణనలో కొత్త విధానం

అమరావతి, ఏప్రిల్ 17 : ఏపీలో జనగణనలో భాగంగా కొనసాగుతున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు స్వీయ లెక్కింపునకు అవకాశం కల్పించామని ఏపీ సీఎస్ జి.సాయిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సీఎస్ సర్క్యులర్ జారీ చేశారు. పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు 15 రోజుల ప్రత్యేక అవుట్‌రీచ్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.అన్నివర్గాల ప్రజలను చేరుకునేలా థీమాటిక్ డ్రైవ్ కొనసాగుతోందని ఏపీ సీఎస్ వ్యాఖ్యానించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సిబ్బంది, కార్యాలయాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖులు, సినీ నటులు, క్రీడాకారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక డ్రైవ్‌లు ఉంటాయని తెలిపారు. స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రచారం చేస్తామని వెల్లడించారు.

# డీలిమిటేషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

**న్యూ ఢిల్లీ :**డీలిమిటేషన్ బిల్లును విపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్యను మార్చకుండా, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును ఉపసం హరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాయి. అలాగే నియోజకవర్గాలను పునర్విభజన బిల్లు కుట్రతో నిండి ఉందని ఆరోపిస్తున్నాయి. దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లను వేగంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో గురువారం ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లు లపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు స్పందించాయి.ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయాలనుకుంటున్నారు : కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల (543) సంఖ్యను మార్చకుండానే, 2023లో తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి, రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు. అలా చేస్తే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రతిపక్షాలు మద్దతు ఇస్తాయని తెలిపారు. మహిళలకు రిజర్వేషన్ల పేరిట మోదీ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయాలనుకుంటుందని, దాన్ని తాము అనుమతించబోమన్నారు."2023 నాటి మహిళా రిజర్వేషన్ల చట్టం నోటిఫికేషన్ నిన్న (గురువారం) రాత్రి వెలువడింది. మోదీ సర్కార్ మహిళా సాధికారత




గురించి మాట్లాడుతోంది. ప్రధాని మోదీ నాటకాన్ని మేము చూశాము. 2023 నాటి చట్టాన్ని గురువారం రాత్రి నోటిఫై చేశారు. వారికి నిజాయితీ ఉంటే చట్టం అమలులో ఈ జాప్యం ఎందుకు?. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రమే జాప్యం చేసింది" అని పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని కుట్ర : తేజస్వీ యాదవ్ మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుతో పాటు నియోజకవంగాల పునర్విభజన బిల్లును చాలా చాకచక్యంగా మోదీ సర్కార్ తీసుకొచ్చిందని ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు. కేంద్ర మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించా ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తోందని అన్నారు. అంతేకాకుండా బీజేపీ, ఆర్ఎస్ఎస్ తమ అజెండాను అమలు చేయాలని చూస్తున్నాయని విమర్శించారు.' 'మహిళా రిజర్వేషన్ల బిల్లులో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని చాలా తెలివిగా చేర్చారు. ఈ రెండూ పూర్తిగా వేర్వేరు అంశాలు. మహిళా రిజర్వేషన్ బిల్లు గతంలోనే ఆమోదం పొందింది. ఆ సమయంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే ఓబీసీ మహిళలకు కూడా రిజర్వేషన్ ఇవ్వాలని మేము డిమాండ్ చేశాం. కానీ అది జరగలేదు. మహిళా రిజర్వేషన్ అంశాన్ని కేవలం ప్రచార ఆర్భాటం కోసమే మోదీ ప్రభుత్వం ముందుకు తీసుకువస్తోంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తోంది. అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది. ఆర్ఎస్ఎస్, బీజేపీ తమ అజెండాను అమలు చేయాలని చూస్తున్నాయి. అందుకు మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం." అని ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ఈ బిల్లు భారీ కుట్రతో నిండి ఉంది : తమిళనాడు సీఎం స్టాలిన్‌లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని, అధికారాన్ని తగ్గించేందుకు డీలిమిటేషన్ బిల్లు 2026ను తీసుకొచ్చారని, ఇందులో భారీ కుట్ర ఉందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. ఈ డీలిమిటేషన్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు ప్రస్తుత రూపంలో పూర్తి మోసం తప్ప మరేమీ లేదన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ కమిషన్ ద్వారా భారతీయ జనతా పార్టీ తమకు నచ్చిన రీతిలో నియోజకవర్గాలను పునర్విభజన చేసుకునేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తోందని ఆరోపించారు. ఈ నల్ల చట్టం ఒక పెద్ద కుట్రతో నిండి ఉందని మండిపడ్డారు. తమ ఆవేదనను లెక్కచేయకుండా అహంకారంతో డీలిమిటేషన్ చేస్తే తమిళనాడులో కేంద్రం తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్టాలిన్ హెచ్చరించారు.ఎన్‌డీఏ సర్కార్ అత్యంత నిజాయితీ లేనిది : ఎస్పీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్‌మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రను చెరిపేయాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు యత్నిస్తోందని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ ఆరోపించారు. 2023లో ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పుడే దానికి ఏకగ్రీవ మద్దతు లభించిందని గుర్తు చేసుకున్నారు. అలాగే బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అత్యంత అవినీతిమయమైనది, నిజాయితీ లేనిదని మండిపడ్డారు.సీట్లు పెరుగుతాయ్- ఎవరూ నష్టపోరు : బీజేపీ నేత అన్నామలై డీలిమిటేషన్ బిల్లు వల్ల తమిళనాడులో ఎంపీ సీట్ల సంఖ్య 39 నుంచి 59కు పెరుగుతుందని బీజేపీ నేత అన్నామలై స్పష్టం చేశారు. అంటే తమిళనాడులో 50 శాతం ఎంపీ స్థానాలు పెరుగుతాయన్నారు. ఈ బిల్లు అమలు తర్వాత కూడా లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం వాటా 21.9 శాతంగానే ఉంటుందని, అందులో ఎటువంటి మార్పు ఉండదన్నారు. ఈ బిల్లు ద్వారా ఏ రాష్ట్రం ఎంపీ సీట్లలో కోత పడదని, ఎవరూ నష్టపోరని వెల్లడించారు. మదురైలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఈ మేరకు అన్నామలై వ్యాఖ్యానించారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం: ఎంపీ శశిథరూర్

పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ ప్రక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది. అయితే డీలిమిటేషన్ బిల్లును ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. (శుక్రవారం) రెండో రోజు కూడా డీలిమిటేషన్ బిల్లుపై చర్చ జరుగుతోంది. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు.లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలు నష్టం జరగదని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని, వారి మాటలకు విరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లు రూపొందించారని ఆయన విమర్శించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా మరింత నష్టపోతాయని శశిథరూర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం మంచిదేనని, అయితే దీని అమలకు 2011 జనాభా లెక్కలకు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు ముడిపెట్టడారని ఆయన విమర్శించారు. ఇవాళ లోక్‌సభలో జరుగుతోన్న డీలిమిటేషన్‌పై చర్చలో ప్రతిపక్షాల తరఫున శశిథరూర్ మాట్లాడుతున్నారు.మరోవైపు లోక్ సభలో ఈ మూడు బిల్లుల ఓటింగ్ ఉత్కంఠ రేపుతోంది. ఇవాళ సాయంత్రం 4 గంటలకు స్పీకర్



ఓంబిర్లా ఓటింగ్ చేపట్టనున్నారు. విపక్షాల్లోని పలు పార్టీలతో ఎన్డీయే నేతలు మంతనాలు చేస్తున్నారు. మరోవైపు ఓటింగ్ వేళ ఇండియా కూటమి వ్యూహరచన చేపట్టింది. పంట కోతకు సిద్ధంగా ఉంది (మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయవచ్చు). మన ప్రస్తుత పార్లమెంటరీ బలాన్ని బట్టి దీనిని తక్షణమే అమలు చేయవచ్చు. చేయాలి కూడా. దీనిని నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడమంటే, మన దేశ చరిత్రలోనే అత్యంత వివాదాస్పదమైన, సంక్లిష్టమైన పరిపాలనా ప్రక్రియల్లో ఒకదానికి భారతీయ మహిళల ఆకాంక్షలను బందీలుగా చేయడమే. ఇండియా కూటమికి భేటీకి ఆర్జేడీ హాజరుకావడంతో రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక్కొక్క సభ్యుడు ఉన్న పార్టీలను కూడా ఈ కూటమి సంప్రదిస్తోంది.

# పంజాబ్ మంత్రి ఇళ్లు, కార్యాలయాలపై ఈడీ దాడులు

**చండీగఢ్:** పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా ఇళ్లు, కార్యాలయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాడులు నిర్వహించింది. మంత్రి కుమారుడు, సహచరులు, వ్యాపార భాగస్వాములు సహా మట్నత్తం 13 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆర్థిక అవకత ˇవకలు, మనీలాండరింగ్‌కు సంబంధించిన కేసుల్లో భాగంగా ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ నిబంధనల కింద గురుగ్రామ్, చండీగఢ్, లుధియానా, జలంధర్‌లలో ఈ సోదాలు చేశారు. సంజీవ్ అరోరా, అతని కుమారుడు కావ్య అరోరా, అలాగే వ్యాపార భాగస్వాములైన హేమంత్ సూద్, చంద్రశేఖర్ అగర్వాల్ నివాసాలు, కార్యాలయాలపై దాడులు చేశారు. పంజాబ్‌లో భారీ స్థాయి రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపడుతోంది హాంప్టన్ స్కై రియల్టీ లిమిటెడ్. దీనికి అరోరా ప్రమోటర్ ఉండగా.. అతని కుమారుడు ప్రస్తుతం ఆ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్‌గా



పనిచేస్తున్నారు. భూముల వినియోగంలో చట్టవిరుద్ధమైన మార్పులు, షేర్ ధరలను తారుమారు చేయడం, అమ్మకాలను పెంచి చూడడం, ఇన్ సైడర్ ట్రేడింగ్, యూఏఈ నుంచి నిధుల రౌండ్ ట్రిప్పింగ్ వంటి ఆరోపణలు ఈ సంస్థపై ఉన్నాయి. వీరు చట్టవిరుద్ధంగా బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించి వచ్చిన ఆదాయాన్ని, అలాగే లెక్కల్లో చూపని నగదును విదేశాలకు పంపారని అనుమానిస్తున్నారు. ఆ తర్వాత నగదును భారతదేశానికి మళ్లించి రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# బీజేపీ బంగ్లా విరోధి- వాళ్లు ప్రజలను వేధించకుండా అడ్డుకుంటా

**బంగ్లా:** బీజేపీని బంగ్లా విరోధిగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, బంగాల్ సీఎం మమతా బెనర్జీ అభివర్ణించారు. తాను ఉన్నంత వరకు బంగ్లా విరోధులైన జమీందార్లు బంగాల్ ప్రజలను వేధించకుండా అడ్డుకుంటూనే ఉంటానని ఆమె తేల్చి చెప్పారు. బంగాల్‌ను, రాష్ట్ర ప్రజల హక్కులను, ఇక్కడి లౌకిక వాతావరణాన్ని, ఐక్యతా స్ఫూర్తిని పరిరక్షించి తీరుతానని దీదీ శపథం చేశారు. రాష్ట్రంలోని లౌకిక వాతావరణాన్ని విచ్ఛిన్నం చేయాలని యత్నించే ప్రతీ శక్తికి వ్యతిరేకంగా పోరాడుతానని మమత వెల్లడించారు. అయితే ఈ పోరాటంలో ఎప్పటిలాగే బంగాల్ ప్రజలంతా తనతో ఉండాలని కోరారు. ఈమేరకు తాను వ్యాఖ్యలు చేసిన ఒక వీడియోను శుక్రవారం ఆమె ట్వీట్ చేశారు. గురువారం రోజు కూచ్ బెహార్ జిల్లాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఈ కామెంట్స్ చేసినట్లు తెలిపారు.సైద్ధాంతికత విషయంలో ఎన్నడూ రాజీపడలేదు 'నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నడూ సైద్ధాంతికత విషయంలో రాజీపడలేదు. నా ప్రయాణమంతా ప్రజలతోనే సాగింది. నా విద్యార్థి రాజకీయాల రోజుల నుంచి మూడుసార్లు సీఎంగా వ్యవహరించినంత



వరకు, ప్రజలతో కలిసి ముందుకు సాగాను. ఈవిషయంలో ఇప్పటిదాకా ఏమాత్రం మార్పు జరగలేదు. ఇకపైనా ఎలాంటి మార్పు జరగదు. మా, మాటీ, మనుష్ (అమ్మ, మాతృభూమి, మనుషులు)ను మించి నాకు ఏదీ సంతోషాన్ని ఇవ్వలేదు. మీరే నాకు విలువైన ఆస్తులు. బంగాల్ ప్రజలంతా గడ్డిపై రెండు పువ్వుల' (జోరా ఫూల్) గుర్తుపై విశ్వాసాన్ని ఉంచండి' అని సీఎం మమతా బెనర్జీ కోరారు.టీఎంసీ ఎమ్మెల్యే దేవశిష్ కుమార్‌పై ఐటీ రైడ్స్ టీఎంసీ ఎమ్మెల్యే దేవశిష్ కుమార్ నివాసం, ఎన్నికల క్యాంప్ ఆఫీసుల్లో ఆదాయపు పన్ను (ఐటీ) అధికారులు శుక్రవారం సోదాలు చేశారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) భద్రతతో కూడిన ఐటీ అధికారుల రెండు వేర్వేరు టీమ్‌లు ఈ రైడ్స్‌ను ఏకకాలంలో నిర్వహించాయి. ఉదయం 6 నుంచి 6.30 గంటల మధ్య దక్షిణ కోల్‌కతా పరిధిలోని దేవశిష్ కుమార్ నివాసం, ఆఫీసుల్లో ఈ సోదాలు జరిగాయి. ప్రస్తుతం బంగాల్‌లోని రాస్ బెహారీ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా దేవశిష్ కుమార్ ఉన్నారు. ఈసారి కూడా మళ్లీ అదే స్థానం నుంచి ఆయన పోటీ చేస్తున్నారు. ఈ స్థానంలో ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. రాస్ బెహారీ అసెంబ్లీ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా, ప్రముఖ కాలమిస్ట్ స్వపన్ దాస్‌గుప్తా పోటీ చేస్తున్నారు. మమత సుడిగాలి పర్యటనబంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఇప్పటివరకు ఆమె చాలా అసెంబ్లీ స్థానాల్లో టీఎంసీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో రాష్ట్రంలో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఎన్నికల ఫలితాన్ని ప్రకటిస్తారు. ఈసారి టీఎంసీ, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. వరుసగా నాలుగోసారి అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో మమతా బెనర్జీ ఉన్నారు. వీలైనన్ని ఎక్కువ అసెంబ్లీ సీట్లను గెల్చుకోవాలనే లక్ష్యంతో బీజేపీ సైతం శ్రమిస్తోందిబీజేపీ దూకుడు - ఫలితాలపై ఉత్కంఠబంగాల్ అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో బీజేపీకి తొలిసారిగా 2016 అసెంబ్లీ ఎన్నికల్లోనే విజయాలు లభించాయి. ఆ పోల్స్‌లో కమలదళం 3 అసెంబ్లీ సీట్లు కైవసం చేసుకుంది. అప్పట్లో టీఎంసీకి 211, కాంగ్రెస్‌కు 44, సీపీఎంకు 26 సీట్లు వచ్చాయి. ఆశ్చర్యకరంగా 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 77 సీట్లను సాధించి ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. ఇక టీఎంసీకి 213, కాంగ్రెస్ - వామపక్ష కూటమికి 0 సీట్లు వచ్చాయి. రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు ఒక్క సీటు కూడా గెలవకపోవడం ఇదే మొదటిసారి. బంగాల్‌లో మొత్తం 294 స్థానాలు ఉన్నాయి. వీటిలో ఈసారి టీఎంసీ, బీజేపీలకు ఎన్ని సీట్లు వస్తాయనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# బ్రేకులు ఫెయిలై అదుపుతప్పిన బస్సు- 40 మందికిపైగా ప్రయాణికులను కాపాడిన కానిస్టేబుల్


**మధ్యప్రదేశ్ :** ఓ కానిస్టేబుల్ అప్రమత్తతతో భారీ ప్రమాదం తప్పింది. బ్రేకులు ఫెయిల్ అయి అదుపు తప్పిన బస్సును సమయస్ఫూర్తితో బోల్తా పడకుండా కాపాడారు. దీంతో 40 మందికిపై ప్రయాణికుల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రయాణికులతో సహా అధికారులు అందరూ కానిస్టేబుల్?ను ప్రశంసిస్తున్నారు. ఈ ఘటన రాజస్థాన్‌లో జరిగింది.అకస్మాత్తుగా బ్రేకులు ఫెయిల్ ధనౌ పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జేతారామ్ గురువారం బార్‌మేర్ నుంచి చౌహటన్ వైపు వెళ్తున్న బస్సులో ప్రయాణిస్తున్నారు. బలౌ ఫాంటా సమీపంలోకి రాగానే బస్సు ముందు వెళ్తున్న పికప్ వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో, బస్సు డ్రైవర్ కూడా ఆపేందుకు ప్రయత్నించాడు. అయితే బస్సు బ్రేకులు ఒక్కసారిగా ఫెయిల్ కావడంతో వాహనం అదుపు తప్పింది. బ్రేకులు పనిచేయకపోవడంతో బస్సు డ్రైవర్ సీటు నుంచి కిందపడిపోయాడు. బస్సులో ఉన్న



ప్రయాణికులు భయంతో కేకలు వేయడం ప్రారంభించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన కానిస్టేబుల్ జేతారామ్ వెంటనే ముందుకు వచ్చి స్టీరింగ్ తన చేతుల్లోకి తీసుకున్నారు. 40 మందికి పైగా ప్రయాణికులు సురక్షితంచాలా కష్టపడి బస్సును నియంత్రించిన జేతారామ్, లోయలో పడిపోకుండా అడ్డుకున్నారు. అనంతరం కొంత దూరం తీసుకెళ్లి సురక్షిత ప్రదేశంలో బస్సును ఆపి, అందరి ప్రాణాలను రక్షించారు. బస్సులో సుమారు 40 నుంచి 50 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో ఎక్కువ మంది మహిళలే. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోవడం విశేషం. అయితే బస్సు డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం.ఘటన అనంతరం పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వగా, స్థానిక పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. కానిస్టేబుల్ జేతారామ్ ధైర్యసాహసాలను పలువురు నేతలు ప్రశంసించా బేబీ కేర్ యూనిట్(ఎన్ఐసీయూ) వద్ద ఉన్న వెయింటింగ్ ఏరియాలోని ఫ్యాన్‌లో సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఆ పొగను గమనించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరవింద్ శర్మ వెంటనే ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌తో మంటలను ఆర్పివేశారు. అనంతరం సిబ్బందిని అప్రమత్తం చేసి, విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు. అలా మంటలు మరింత వ్యాప్తించకుండా అడ్డుకున్నారు. అలా ఆ సమయంలో ఎన్ఐసీయూలో ఉన్న 27 మంది నవజాత శిశువులను ఆయన కాపాడారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి ఆసుపత్రిలోని మిగిలిన రోగలను, హాస్పిటల్ స్టాఫ్‌ను సురక్షితమైన ప్రదేశానికి తరలించారు.ట్రాఫిక్ కానిస్టేబుల్ అని చెప్పినా వినలేదుమధ్యప్రదేశ్ లోని ఇండౌంకు చెందిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సోనాలి సోనీ, రోడ్డు ప్రమాదానికి గురైన ఒక యువతి ప్రాణాలను కాపాడారు. యువతి ఇండౌర్‌లోని పలాసియా కూడలిని దాటుతుండగా ఓ బైట్ డీ కొట్టింది. దాంతో ఆమె తీవ్రంగా గాయపడింది. అలా తీవ్ర రక్తస్రావ్యం కారణంగా రోడ్డుపై కుప్పకూలిన ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఆ సమయంలో అక్కడ ఉన్న సోనాలి వెంటనే స్పందించి ఆటోను బుక్ చేసి బాదితురాలిని హాస్పటల్‌కి తీసుకెళ్లారు. కానీ అక్కడి సిబ్బంది ఆమెకు వైద్యం చేయడానికి నిరాకరిచారు. ఎఫ్ఐఆర్ లేకుండా చికిత్స చేయమని చెప్పారు. తాను ట్రాఫిక్ పోలీస్ అని చెప్పినా వారు వినలేదు. దాంతో ఆమె మరో ఆస్పత్రికి తరలించి తనని కాపాడారు

# ఘోర రోడ్డు ప్రమాదం.. కాలి బూడిదైన ఆరుగురు..

**బెంగళూరు, ఏప్రిల్ 17:** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టైరు పేలి ఓ కారు బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు కూడా వ్యాపించాయి. మంటల్లో కాలి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన యాదగిరి జిల్లాలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం ఉదయం ఓ ప్రైవేట్ బస్సు కలబురగి నుంచి బెంగళూరు వెళుతోంది. మరో వైపు ఓ కారు యాదగిరి నుంచి రాయచూరు వెళుతోంది. యాదగిరి దగ్గర కారు ప్రమాదానికి గురైంది.హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. దీంతో అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణి



స్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ ప్రమాద స్థలానికి వెళ్లారు. అక్కడి పరిస్థితిని సమీక్షించారు. అధికారులను ప్రమాదం గురించి అడిగి తెలు సుకున్నారు. అనంతరం ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ ప్రమాదంలో ఆరు మంది చనిపోయారు. ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. టైర్ పేలటం ప్రమాదం జరిగింది' అని తెలిపారు.

# థార్‌తో ఐదుగురిని ఢీకొట్టిన ఎమ్మెల్యే కొడుకు




**భోపాల్:** బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు థార్ వాహనం నడిపిపాడు. బైక్‌తోపాటు, రోడ్డు పక్కన నడిచి వెళ్తున్న మహిళలపైకి దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. అయితే తాను హారన్ మోగించినప్పటికీ ఎందుకు తప్పుకోలేదంటూ వారిపైనే ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో ఈ సంఘటన జరిగింది.పిచోర్ ఎమ్మెల్యే ప్రీతమ్ లోధి కుమారుడైన దినేష్ లోధి గురువారం సాయంత్రం 7.30 గంటల సమయంలో థార్ వాహనం నడిపాడు. కరేరా ప్రాంతంలో బైక్‌పై వెళు_న్న ముగ్గురితోపాటు నడుస్తున్న ఇద్దరు మహిళలపైకి థార్‌ను దూకించాడు. వెనుక నుంచి వారిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కరేరా పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాడ్‌మేర్- జైసల్మేర్ ఎంపీ ఉమ్మేదారావ్

**హర్యానా:** కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు చివరకు క్రమశిక్షణ చర్యలకు దారితీశాయి. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేసిన ఐదుగురు ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ అధిష్ఠానం ఉక్కుపాదం మోపింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి.. అభ్యర్థి ఓటమికి కారణమైన ఐదుగురు శాసన సభ్యులను ప్రాథమిక సభ్యత్వం నుంచి తక్షణమే సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.సస్పెన్షన్‌కు గురైన నేతలు వీరే..హర్యానా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (హెచ్‌పీసీసీ) అధ్యక్షుడు రావు నరేంద్ర సింగ్ విడుదల చేసిన ఆదేశాల ప్రకారం.. శైలీ




చౌదరి, రేణు బాలా, సర్దార్ జర్నైల్ సింగ్, మహమ్మద్ ఇలియాస్, మహమ్మద్ ఇస్రాయిల్ పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. మార్చి 16వ తేదీన రెండు రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వీరంతా పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేశారని అధిష్ఠానం నిర్ధారించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతోనే ఈ కఠిన చర్యలు తీసుకున్నట్లు పార్టీ స్పష్టం చేసింది.అరకొర సమాధానాలుక్రాస్ ఓటింగ్ ఘటనపై వివరణ కోరుతూ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ గతంలోనే వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే ఐదుగురిలో కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. మిగిలిన వారు పట్టించుకో కపోవడంతో పాటు ఇచ్చిన వివరణలు కూడా సంతృప్తికరంగా లేవని భావించిన హైకమాం డ్.. వీరిని పార్టీ నుంచి సాగనంపాలని నిర్ణయించుకుంది. "పార్టీ నిర్ణయాలను ధిక్కరించే ఎవరినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు. క్రమశిక్షణే మాకు పరమావధి" అని రావు నరేంద్ర సింగ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రజలకు మరింత భారం కానున్న సీట్ల పెంపు !

మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై పార్లమెంటు సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఈ సమావేశాలకు చాలా ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న, చట్టసభల్లో అమలుకు నోచుకుని మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం నారీ శక్తి వందన్ అధినియమ్ మోడీ ప్రభుత్వం అమలు చేసేందుకు పట్టుదలగా ఉంది. నిజానికి ఇది ఎన్నో ఏళ్ల కల. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. ఈ క్రమంలో దేశంలో 50శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్ అన్నది హక్కుగా దక్కాల్సిందే. పురుషాధిక్యాన్ని ఎదురొడ్డి నిలబ డాలంటే వారికి రిజర్వేషన్లు ఉండాల్సిందే. అయితే ఈ విషయంలో ఇప్పటికే ఉన్న సీట్లకు అనుగుణంగా అమలు చేయకుండా లోక్‌సభ సీట్లను 816కి పెంచడం అన్నది చాలా దారుణం. ఎందుకంటే ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్లతోనే దేశం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ప్రజాప్రతినిధులకు ఇచ్చే జీత భత్యాలు, పెన్షన్లు, క్వార్టర్లు, విమాన ఖర్చులు ఇలా చెప్పుకుంటూ పోతే తడిసి మోపెడువుతున్నాయి. ఈ ఖర్చులను తగ్గించి, జీతభత్యాల్లో కోత విధించి, పెన్షన్లు తగ్గించాల్సి ఉన్నా వాటిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు వీరికెందుకన్నది చెప్పడం లేదు. ఒక్కొక్కరు రెండేసి పెన్షన్లు పొందుతు న్నప్పటికీ ఘనత వహించిన మోడీ ప్రభుత్వం గుర్తించడం లేదు. దీనిగురించి చట్టసభల్లో అడిగేవారు లేరు. ఇప్పుడు ఎంపిలు, ఎమ్మెల్యేల ఖర్చులు వేల కోట్లల్లో ఉంటోంది. దీనిని మరింతగా పెంచడం కన్నా తగ్గించాలి. ఒకవేళ సీట్లు పెంచాల్సి వస్తే ఓ 50 లేదా 60 వరకు పెంచి వుంటే బాగుండేది. కనీసనం ఓ 600 వరకు పెంచి, అందులో 250 మహిళలకు కేటాయిస్తే మంచిది. ప్రజాప్రతినిధుల సంఖ్యను పెంచి జనం మీద బాదే బదులు తగ్గిస్తే మంచిది. సీట్లు పెంచడం లాభం కనుక పెంచుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. కానీ మహిళా భివృద్ధి కోసం పాటుపడే లక్ష్యంలో మాత్రం అభినందించాల్సిందే. మహిళల విద్యకు, ఆర్థికంగా ఎదిగేందుకు ఊతమివ్వాలి. విద్యారంగంలో మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. ఉదారంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ చేస్తూనే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో కూర్చోబెట్టడానికి అవకాశం కల్పించాలి. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న పార్టీలు ఇవన్నీ చర్చించాలి. సీట్ల సంఖ్యను పరిమితం చేసి, జీతభత్యాలన ఎత్తేసి, పెన్షన్లను రద్దు చేసేలా చర్చ చేయాలి. కేవలం రాజకీయ లబ్ది కోసమే చేయడం అన్నది సరికాదు. బిజెపికి గత ఎన్నికల్లో కూడా మహిళా ఓటు బ్యాంకు చాలా కీలకంగా మారిందన్న గణాంకాలు ఉన్నాయి. 2014 నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్ని పరిశీలిస్తే.. మహిళల ఓట్ల వల్లే బిజెపి గెలిచిందనడంలో అతిశయోక్తి లేదు. 1998 ఎన్నికల్లో బిజెపికి మహిళా ఓటింగ్ 33 శాతం. అప్పుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కి 30 శాతమే. ఆ తర్వాత మళ్లీ బిజెపికి మహిళా ఓటింగ్ తగ్గినా.. 2014 నుంచి క్రమేణా పెరుగుతోంది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 22 శాతం అయితే.. బిజెపికి 36 శాతం మహిళా ఓటింగ్ నమోదైందని ఎన్ఇఎస్ గణాంకాలే వెల్లడించాయి. అంటే మహిళలు అండగా ఉన్నందున ప్రతి విషయంలోనూ బిజెపి వారికి అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ఇబ్బడిముబ్బడిగా ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెంచి, మహిళల కోసమే అని చెప్పడం సరికాదు. సీట్ల సంఖ్యను పెంచకుండానే వారికి 33శాతం అమలు చేయవచ్చు. విపక్షాలు కూడా ఇదే కోరుతున్నాయి. 2019లో 89.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 46.5 కోట్ల మంది పురుషులు, 43.1 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 2024కి 96.8 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు 47.1 కోట్లకి చేరారు. అంటే 2019కి కంటే 2024కి నాలుగు కోట్లమంది మహిళా ఓటర్లు పెరిగారు. ఇక ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు 2.63 పెరగగా వారిలో 1.41 కోట్ల మంది మహిళలు, 1.22 మంది పురుషుల ఓటర్లు పెరిగారు. 2019లో 12 రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో మహిళా ఓటర్లు పెరిగారు. అయితే 2024లో 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో 19 రాష్ట్రాల్లో మహిళా



ఓటింగ్ పెరిగింది. అందువల్ల న్యాయంగా వారికి దక్కాల్సిన సీట్లను ఇవ్వాల్సిందే. అయితే అందుకోసం ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను భారీగా పెంచడం సరికాదు. ఇప్పుడున్న లోక్‌సభ సీట్లు 543 కాస్తా.. 816కి పెరుగుతాయని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సీట్ల కేటాయింపుల్లో కూడా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభ స్థానాల పరంగానూ, ఇటు రాష్ట్రాల పరంగానూ ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెరగడం ఓ రకంగా రాజకీయ పార్టీలకే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ÷ాజకీయంగా మహిళలు ఎదగాలన్నది, పరిపాలనలో భాగస్వామ్యం కావాలన్న విషయంపై ఎవరికీ వ్యతిరేకత లేదు. రాజకీయాల్లో ధనబలం, కండబలం నిరోధించాలంటే మహిళలను రాజకీయాల్లోకి తీసుకుని రావాల్సిందే. ఆ విషయంలో మహిళకు ఆర్థిక స్వేచ్ఛను కూడా ఇవ్వాల్సిందే. ఆస్తిలో హక్కులు కల్పించాల్సిందే. ఒకవేళ గెలిచినా.. మహిళల్ని తమ ఆలోచనలకు తగ్గట్టుగా పనిచేయనివ్వాలి. సామాజిక, ఆర్థిక పరంగా మహిళలు చైతన్యవంతంగా ఉంటే మంచి సమాజాం ఏర్పడుతుంది. సీట్ల పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం లేదు. మహిళా కోటాను అమలు చేయడం కోసం సీట్లు పెంచాలనుకోవడం సరికాదు. అందువల్ల ఉన్న సీట్లలో 33శాతం అమలు చేయడమో లేదా, ఇపుడు 542ను 200కు పెంచడమో సబబుగా ఉంటుంది. ఏకంగా 816కు పెంచడం దేశంపై ముఖ్యంగా పన్నులు కట్టే ప్రజలపై భారం మోపడమే అవుతుంది.

## దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

**• డీలిమిటేషన్ పక్రియపై శశిథరూర్**



**న్యూఢిల్లీ,ఏప్రిల్17:** పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ పక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది. అయితే డీలిమిటేషన్ బిల్లును ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. శుక్రవారం రెండో రోజు కూడా డీలిమిటేషన్ బిల్లుపై చర్చ కొనసాగింది. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని, వారి మాటలకు విరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లు రూపొందించారని ఆయన విమర్శించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా మరింత నష్టపోతాయని శశిథరూర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం మంచిదేనని, అయితే దీని అమలకు 2011 జనాభా లెక్కలకు, నియోజకవర్గాల పునర్విభజన పక్రియకు ముడిపెట్టడారని ఆయన విమర్శించారు. ఒకేసారి 816 మంది సభ్యులకు సీట్లు పెంచడం ఆషామాషీ కాదన్నారు. దీంతో ఎన్నో సమస్యలు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు లోక్ సభలో ఈ మూడు బిల్లుల ఓటింగ్ ఉత్కంఠ రేపుతోంది. సాయంత్రం 4 గంటలకు స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ చేపట్టనున్నారు. విపక్షాల్లోని పలు పార్టీలతో ఎన్డీయే నేతలు మంతనాలు చేస్తున్నారు. మరోవైపు ఓటింగ్ వేళ ఇండియా కూటమి వ్యూహరచన చేపట్టింది. ఇండియా కూటమికి భేటీకి ఆర్జేడీ హాజరుకావడంతో రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక్కొక సభ్యుడు ఉన్న పార్టీలను కూడా ఈ కూటమి సంప్రదిస్తోంది.

## రెండోరోజూ నల్లదుస్తులతో డిఎంకె సభ్యులు

**ఆదరాబాదరాగా చట్టాలను తేవడంపై కనిమొళి అభ్యంతరం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17:** మహిళా రిజర్వేషన్ అమలు, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులపై పార్లమెంటులో రెండోరోజు చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ సాగుతోంది. ప్రభుత్వ తీరుపై మరోసారి ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సభలో చర్చ జరుగుతుండగా మహిళా రిజర్వేషన్‌పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆక్షేపించాయి. కేంద్ర ప్రభుత్వం తీరుపై డీఎమ్‌కే ఎంపీ కనిమొళి మండిపడ్డారు. డిఎంకె ఎంపిలు వరుసగా రెండోరోజూ నల్లదుస్తులతో సభకు హాజరయ్యారు. హోం మంత్రి అమిత్ షా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని



ఈ సందర్భంగా కనిమొళి అన్నారు. రోజుల వ్యవధిలో బిల్లులు ఆమోదింపచేసుకోవాలనే ప్రయత్నంలో రాజకీయ లెక్కలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇది అసలైన సమాఖ్య స్ఫూర్తి కాదని అన్నారు. రాష్ట్రాల హక్కులను ఈ ప్రభుత్వం గుర్తించట్లేదని అన్నారు. ఢిల్లీ సార్ల కోసమే రాష్ట్రాలు ఉన్నట్టు కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రం చర్యలపై మండిపడ్డారు. డీలిమిటేషన్‌కు మహిళా రిజర్వేషన్ బిల్లు బందీగా మారిందని అన్నారు. ఈ వ్యవహారాన్ని డీలిమిటేషన్‌తో లంకె పెట్టకూడదని అన్నారు. మహిళా బిల్లుకు అభ్యంతరం లేదని, కేవలం డీలిమిటేషన్ విషయంలోనే ఇంత తొందరెందుకని ప్రశ్నించారు. కావాలంటే ఉన్న సీట్లతోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

## మరింత పెరిగిన బంగారం ధర



**హైదరాబాద్,ఏప్రిల్17:** భారత్‌లో బంగారం ధరలు గత మూడు రోజులుగా ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ అనిశ్చితులు తగ్గుతాయన్న సంకేతాలతో పాటు అక్షయ తృతీయ సమీపిస్తున్న తరుణంలో పసిడికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. గత మూడు రోజుల్లో పసిడి ధరలు సుమారు రూ.3 వేల మేర పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,580గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,42,610గా ఉంది. వెండి ధర దాదాపుగా స్థిరంగానే ఉంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,74,900ల వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,670గా ఉంది. ముంబైలో రూ.1,55,580 వద్ద, న్యూఢిల్లీలో రూ.1,55,730 వద్ద కదలాడుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర చెన్నైలో రూ.1,43,610గా, ముంబైలో రూ.1,42,610గా, న్యూఢిల్లీలో రూ.1,42,760గా ఉంది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో వెండి ధరలు రూ.2.69 లక్షల నుంచి రూ.2.74 లక్షల వరకూ ఉన్నాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర 4,787 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 78 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## అమరావతి వివాదానికి అంతమెప్పుడు

సమైక్యాంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయి పుష్కరకాలం పూర్తి కావొస్తున్నది. తెలంగాణకు నాలుగు శతాబ్దాల కాలంగా రాజధానిగా ఉన్న హైదరాబాద్ యథావిధిగా కొనసాగుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రాజ ధాని రగడ రోజుకో మలుపు తిరుగుతున్నది. వారికిది కొత్తకాదు, ముందునుంచి ఉన్నదే. పార్లమెంటు ఆమోదంపొంది చట్టబద్ధమైన రాజ ధానిగా అమరావతి మున్ముందు కొనసాగుతుందా లేదంటే జగన్మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే మూడు రాజధానులు లేదా మావిగన్ అంశం తెరపైకి తెస్తారా అనే ప్రశ్నలు ఏపీ ప్రజలను వేధిస్తున్నాయి. దేశంలో ఎన్నో రాష్ట్రాలు, రాజధానులు ఏర్పడ్డాయి. కానీ, ప్రభు త్వం మారినప్పుడల్లా రాజధాని మారడం ఒక్క ఏపీలోనే చూస్తున్నాం. ప్రభుత్వాధినేతలు ఎవరైనా ఈ రకమైన వివాదం వాంఛనీయం కాదు.ఆంధ్రులకు రాజధాని కష్టాలుపుట్టుకతోనే మొదలయ్యాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ఆంధ్ర, కేరళ,. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల ఏర్పాటు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడానికి కేంద్రం థార్ కమిషన్‌ను నియమించింది. అప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రాల పునర్వ వస్థీకరణ కష్టతరమైందని ఆ కమిషన్ భావించింది. నాటి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య థార్ కమిషన్ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. చివరికి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, కేంద్ర హోంమంత్రి వల్లభారు పటేల్, పట్టాభి ముగ్గురితో జెవిపి కమిటీ ఏర్పాటయింది. ప్రాథమిక అధ్యయనం అనంతరం జెవిపి కమిటీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసింది కానీ, మద్రాస్‌తో కూడిన ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అంగీకరించలేదు. అదే సమయంలో ఉమ్మడి మద్రాస్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆంధ్ర



ప్రాంతంలో ఓడిపోయి బలహీన పడింది. రాజధాని అంశం తెరమరుగైంది. అనంతరం ఆంధ్ర రాష్ట్రం కోసం సర్వోదయనేత స్వామిసీతారాం నెల రోజులపాటు నిరాహార దీక్ష చేయగా ఆచార్య వినోబా భావే విరమింపచేశారు. కొంతకాలానికి పొట్టి శ్రీరాములు మద్రాస్‌తో కూడిన ఆంధ్ర రాష్ట్రం కోసం గొంతెత్తినప్పుడు నెహ్రూ పట్టించుకోలేదు. ఉమ్మడి మద్రాస్ ముఖ్యమంత్రి రాజాజీ లెక్కచేయలేదు. ఆశయం నెరవేరకుం డానే పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్ష అనంతరం కీర్తిశేషులయ్యారు. ఆగ్రహించిన ఆంధ్రులు పెద్దఎత్తున ఉద్యమిం చారు. తుదకు నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు ప్రకటించారు. కానీ, మద్రాస్ నగరం దక్కలేదు. అది ప్రకాశం పంతులును నిరాశకు గురిచేసింది.కృషీకార్ లోక్‌పార్టీ అధినేత ఎన్‌జి రంగా, ప్రజాపార్టీ అధినేత ప్రకాశం పంతులు, కమ్యూనిస్టు నేతలు చంద్ర రాజేశ్వరరావు పుచ్చలపల్లి సుందరయ్య, అధికార కాంగ్రెస్ నేతలైన రాజాజీ, కామరాజ్, నీలం సంజీవరెడ్డి వంటి ఉద్దండులతో ఢకనేగలిగే స్థితిలో ఉన్నారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు తిరుపతి రాజధానులుగా చర్చకొచ్చినా నాయకుల్లో ఏ ఒక్క నగరం విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. చివరికిమధ్యే మార్గంగా కర్నూలుకు అందరూ సరేనన్నారు. రాయలసీమలో రాజధాని ఉండాలన్న శ్రీబాగ్ ఒప్పందం కూడా అందుకు తోడైయింది. కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం (నేటి ఆంధ్రప్రదేశ్) ఏర్పడింది. అయితే రాయలసీమ కోస్తా ఉత్తరాంధ్ర వైరుధ్యాలు యధావిధిగా కొనసాగుతూ వచ్చాయి.

1956లో హైదరాబాదు రాజధానిగా తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడ్డాక ఆ వివాదాలు తగ్గుముఖం పట్టాయి. నాడు కమ్యూనిస్టులకు పట్టుందన్న కోపంతో విజయవాడ రాజధానికి ఇతర పార్టీలు అంగీకరించలేదు. కానీ వాస్తవానికి గన్నవరం విమానాశ్రయం, కలకత్తా, మద్రాస్, హైదరాబాద్ కలిపే అతిపెద్దరైల్వే జంక్షన్ రహదారులు సమీపంలో బందరు ఓడరేవు, కృష్ణానది, వ్యాపారాలు, సినిమా నిర్మాణాలు, శతాబ్దాల చారిత్రక సాంస్కృ తిక వైభవం అన్నీ ఉన్న విజయవాడ అప్పుడే ఏకాభిప్రాయంతో 1953లోనే రాజధాని అయ్యుంటే ఆంధ్రులకు ఈ దుస్థితి ఉండేది కాదు.

# వ్యవసాయ మార్కెట్లో వడ్ల కొనుగోలుకై రైతుల ఎదురుచూపులు

**– తక్షణం వడ్లు కొనుగోలు ప్రారంభించాలి. కే.వి.రమణ బిఆర్ఎస్ నాయకులు**



**ఉమ్మడి ఖమ్మం, ఏప్రిల్ 17 :** బూర్గం పహాడ్ మండల కేంద్రంలో నేడు బిఆర్ఎస్ నాయకులు కే వి రమణ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతుల బాధలు స్వయంగా పరిశీలించారు . ఈ సందర్భంగా కే వి రమణ మాట్లాడుతూ గత 20 రోజుల నుండి వరి కోతలు జరుగుతుండగా వడ్లు వ్యవసాయ మార్కెట్లలో , రోడ్ల ప్రక్కన, రైతుల కల్లాల్లో వడ్లు ఆరబోసుకుని కొనుగోలుకై కళ్ళు కాయలు కాసేలా రైతులు ఎదురుచూస్తున్నారు . గత కెసిఆర్ ప్రభుత్వంలో వ్యవసాయం పండుగలా జరిగిందని ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పంట కొనుగోలుకై ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొని ఉన్నదని రైతులు వాపోతున్నారని ఎద్దేవా చేశారు . అకాల వర్షాలు సంభవించి పంట కొట్టుకుపోతుందేమోనని రాత్రనకా పగలనకా పంటను కాపలా కాస్తు రైతులు గజగజ వణుకుతున్న పరిస్థితి కడు దయనీయంగా ఉందని విచారం వ్యక్తం చేశారు .

**– ఈ అవకాశంతో అందిన కాడికి దోచుకుంటున్న వ్యాపారస్తులు:**

వ్యాపారస్తులు ఇదే అదునుగా భావించి అరా కోరా చెల్లించి రైతులను నిండా ముంచుతున్నారు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు సరైన మద్దతు ధర చెల్లించకుండా రకరకాల కారణాలతో అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి కొనుగోలు ప్రారంభించాలి ప్రభుత్వం తక్షణం మొద్దు నిద్ర వీడి పంట అకాల వర్షాలకు గురికాకుండానే రైతుల వరి పంటను కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు కే వి రమణ డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల ప్రతిభకు సన్మానం



**ఉమ్మడి ఖమ్మం,ఏప్రిల్ 17 :** ఏ.జి.హెచ్.ఎస్ దుర్గం గొల్లగూడెం పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు తమ ప్రతిభతో విశేష ఫలితాలు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారు.విద్యార్థిని వాసం శ్రీ సౌజన్య మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 440లో 430 మార్కులు సాధించి అశ్వారావుపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే దాది జ్ఞానాంబిక మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో 500లో 430 మార్కులు సాధించి అదే కళాశాలలో ప్రథమ స్థాయిలో రాణించింది.ఇక కుంజ సిరివెన్నెల మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో 500లో 466 మార్కులు సాధించి దమ్మపేట మండలంలోని గురుకుల కళాశాల, అంకంపాలెంలో ప్రథమ శ్రేణి మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది.ఈ సందర్భంగా మా పూర్వ విద్యార్థులు ప్రథమ శ్రేణిలో రాణించినందుకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ మరియు సిబ్బందితో పాటు కార్యక్రమంలో పెద్ద గొల్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ యాట్ల రామదాసు
మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ రావుల అప్పారావు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించి సన్మానించారు.
మా పాఠశాల పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు ఇతర
విద్యార్థులకు ఆదర్శంగా
నిలుస్తాయని
తెలియజేస్తున్నాము.

# పెద్ద ప్రాజెక్ట్ పున: నిర్మాణం చేపట్టాలి

**-సిపిఐ పాదయాత్రలో జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా**
**అశ్వారావుపేట పెద్దవాగు ప్రాజెక్టు పున నిర్మానం లో తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లు విఫలం**
**-98 కోట్ల తో ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టలేరా**
**-తెలంగాణ మంత్రులు తుమ్మల -పొంగులేటి రైతులకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలేనా**




**ఉమ్మడి ఖమ్మం,ఏప్రిల్ 17 :** సిపిఐ ఆధ్వర్యంలో పెద్దవాగు ప్రాజెక్టు నుంచి వేలేరుపాడ్ వరకు పాదయాత్రను ప్రారంభించి మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ సిపిఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ,సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబిర్ పాషా-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ,సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్వనాథం ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ డి సలీం నరాటి ప్రసాద్ ,కారం ధారయ ,బాడిశ రాము ,పిట్టా ప్రసాద్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య.ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ పెద్దవాగు ప్రాజెక్ట్ వరద కు కొట్టకు పోయి దాదాపు రెండు ఏళ్ళు అవుతున్న నేటివరకు ప్రాజెక్టు పునర్నిర్మాణం చేపట్టలేక పోవటం అంటే ప్రభుత్వం వైఫల్యం చెందినది అని ఈశ్వరయ్య అన్నారు.

పెద్దవాగు ప్రాజెక్టు ఆయకట్టు 82 శాతం ఆంధ్రప్రదేశ్ రైతులకు తెలంగాణ రైతులకు 18 శాతం ఆయకట్టు ఉన్నది అని ప్రాజెక్ట్ పునర్నిర్మాణం కోసం 92 కోట్లు ఎస్టిమేషన్ చేసి నిధులు మంజూరి చెయ్యకుండా నిద్రపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు గిరిజన రైతులకు సాగునీరు అందించటం కోసం నిధులు మంజూరి చెయ్యరా అని ప్రశ్నించారు. రెండు ఏళ్ళు నుండి పంటలు సాగు చెయ్యక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రాజెక్టు కట్ట తెగిపోతే తెలంగాణ ప్రభుత్వం రింగు బండ కోసం 3 కోట్ల పై చిలుకు ఖర్చు పెట్టినా నిరుపయోగం చేసి చేతులు దులుపుకున్నారు అని, తక్షణమే 92 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి అని, కొత్తగా 5 లాక్స్ ఏర్పటు చెయ్యాలి అని అన్నారు.శుక్రవారం పెద్దవాగు ప్రాజెక్ట్ నుండి వేలేరుపాడు వరకు వేయి మంది భారీ పాదయాత్ర నిర్వహించడం జరిగింది.తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభం చెయ్యాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**– న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి**
**– తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**

**కొత్తగూడెం ఏప్రిల్ 17 :** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ ω పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా కొత్తగూడెం ఆర్డీవో కి వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాటాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు,నేటికి పెండింగ్లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు.2026 జూన్ 2వ తేదీనాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఎల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్య కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోట రవికుమార్ అధ్యక్షులు టీజిటిఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా; ఎం అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి టి జి టి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – బి. గన్యా నాయక్ వైస్ ప్రెసిడెంట్ టి జి టి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా; ఎమ్ ఎ రాజు అధ్యక్షులు టిజిటిఏ ఖమ్మం జిల్లా; భద్ర నాయక్ అధ్యక్షులు టీజీ ఆర్ ఎస్ఎ భద్రాద్రి జిల్లా; హాసన్ ఖాన్ తాసిల్దార్ రిటైర్డ్; జె నారాయణరావు తాసిల్దార్ రిటైర్డ్ ;బి లక్ష్మణ్ అసోసియేట్ ప్రెసిడెంట్స్ టి జి ఆర్ ఎస్ ఎ. భద్రాద్రి;. శ్రీమతి తిరుమల నయాబ్ తాసిల్దార్; బుల్లి బాబ సీనియర్ సహాయకులు
తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు ఆలయాలే పట్టుకొమ్మలు ముఖాముఖి





: స్వర్ణకుమార్.కొండా ప్రత్యేక ముఖాముఖిలో సనాతన ధర్మ పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తూ సన్యాస ఆశ్రమం స్వీకరించి అనతి కాలంలోనే అఖిలభారత దండి పీఠం పీఠాదీశ్వరులు అయిన శ్రీ శ్రీ 1008 శ్రీ సుదర్శన ఆశ్రమ దండి స్వామీజీ వారితో...
బ్యూరో చీఫ్: స్వామీజీ నమస్కారం
స్వామీజీ:నారాయణ నారాయణ
బ్యూరో చీఫ్:ఎలా ఉన్నారు స్వామీజీ?మేము అడగగానే మాకు సమయం కేటాయించినందుకు ధన్యవాదాలు.స్వామి ఈ ముఖాముఖి లో మిమ్మల్ని మాకు తెలియని విషయాలు మరియు భక్తుల సందేహాలు అడుగుతాము మీరు వివరంగా చెప్పండి
స్వామీజీ:తప్పకుండా
బ్యూరో చీఫ్:తమ ఆశ్రమం ఎక్కడ ఉంది?మీ గురువు ఎవరు ? మీ సన్యాస ఆశ్రమం స్వీకరించి ఎన్ని సంవత్సరాలు అవుతుంది? మీ నామధేయంలో ఉన్న అర్థంఏమిటి?
స్వామీజీ:శృతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం నమామి భగవత్ పాద శంకరం లోక శంకరం
ముందుగా జగద్గురువు శ్రీ ఆదిశంకర భగవత్ పాదాచార్యుల పాద పదములకు నమస్కరిస్తూ మా నామధేయం శ్రీ శ్రీ 1008శ్రీ సుదర్శన ఆశ్రమ దండి స్వామీజీ
మా ఆశ్రమం బాన్సువాడ పట్టణం లో ఉంది మేము కాశీ అస్సీ ఘాట్ లో గల గోవిందాశ్రమ దండి స్వామీజీ వారి శిష్యులం గురుదేవుల ఆజ్ఞ అనుసరించి అఖిల భారత దండి పీఠం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లకు పీఠాదీశ్వరులుగా నియమించబడ్డం.మేము సన్యాస ఆశ్రమం స్వీకరించి 5 సం.ల కాలం అవుతుంది.
బ్యూ. చీ.: ఆశ్రమంలో ఏమేం కార్యక్రమాలు ఉంటాయి స్వామీజీ
స్వామీజీ:ఆశ్రమంలో కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం మరియు కాలభైరవ స్వామి ఆలయం, వారాహి మాత ఆలయంలతో పాటు నూతనంగా దక్షిణాభిముఖంగా కూర్చొని ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం చేయాలని సంకల్పం చేశాము దండి స్వామీజీ పరంపర మన తెలుగు రాష్ట్రాల్లో చాలా తక్కువ ఎక్కువగా ఉత్తర భారత దేశంలో ఉంటుంది.ఇక ఆశ్రమంలో నిత్యం భక్తులకు,శిష్యులకు,ఆలయ సేవలతో పాటు పీఠంలో నిత్య పూజలు అన్నదానాలు,గోసేవలు ఉంటాయి త్వరలో వేదసేవ చేయాలనే సంకల్పం కూడా ఉంది
బ్యూ.చీ: ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాల్లో అందరూ పీఠాలు పెడుతూ సమస్యలు పోగొడుతాం అంటున్నారు వీటిని ఎలా చూస్తారు స్వామి
స్వామీజీ:(నవ్వుతూ)సరియైన సద్గురువు యొక్క పరంపర లేకుండా ప్రతీ ఒక్కరికీ కలలో అమ్మవారు అని అయ్యవారు అని ఏదో ఒకటి చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాం అని అనుకుంటారే తప్ప అసలు వారిని వారే మోసం చేసుకుంటున్నారని తెలియని అమాయకత్వంలో ఉంటారు అంతటా నిండి ఉన్న పరమాత్మ ఎదుటివారిలో ఉన్నాడని తెలుసుకోలేకపోవడం వారి అజ్ఞానాంధకారం అది కూడా తొలిగి వెలుగు నిండాలని ఈశ్వరుని మనసా వాచా కర్మణా మొక్కడమే.
బ్యూరో చీఫ్:చాలా చక్కగా సెలవిచ్చారు స్వామి మీరు ఇన్ని కార్యక్రమాలు చేపట్టుటకు మీకు ఆదాయం ఎలా స్వామీ
స్వామీజీ:హా బాగా అడిగావు నాయనా నిజం చెప్పాలంటే ఆ విశ్వేశ్వరుడు కొద్దిగా మమ్మల్ని ఇబ్బంది పెడుతూనే ఉంటాడు ఏదో భక్తుల కోరికలు తీరి వారు తీర్చుకున్న మొక్కల రూపంలో, భక్తుల తృణమో ఫలమో రూపంలో సేవ చేసుకుంటారు ఆ ఈశ్వరుడు అలా నడిపిస్తున్నాడు ఇంకా దాతలు ముందుకొచ్చి సహయ సహకారాలు అందిస్తే ఇంకా ఎన్నో కార్యక్రమాలు రూపుదాల్చుకుంటాయి
బ్యూ. చీ.:ఇప్పటివరకు మీరు ఎన్ని ఆలయ ప్రతిష్ఠలు చేశారు?
స్వామీజీ: ఏమో నాయనా లెక్క పెట్టలేదు సనాతన ధర్మం పరిరక్షణకు ఆలయాలే పట్టుకొమ్మలు కావున ఎన్ని ఎక్కువ ఆలయాలు ప్రతిష్టించి నిత్య దూప దీప పూజలు అందితే అంత రక్షణ కావున చేస్తూనే ఉంటాం
బ్యూరో చీఫ్: హిందువులపై మరియు గోమాతపై జరిగే దాడుల పట్ల మీ వైఖరి ఏమిటి స్వామి?
స్వామీజీ:లక్ష్మీః పద్మాలయా విద్యా గావో మాతా సరస్వతీ ।
తుష్టిః పుష్టిః తథా శక్తిః శ్రీశ్చాపి గోగణాశ్రితాః ॥
సకల దేవతలకు ప్రత్యక్షమైన గోవులపై జరిగే దాడులను గతంలో ఆపిన సందర్భాలు చాలా ఉన్నాయి గోమాత రక్షణకు సనాతన ధర్మం పరిరక్షణకు మేము ఉన్నదే అన్నారు సన్యాస ఆశ్రమం తీసుకున్నది కూడా అందుకే గోరక్షణ, దేశరక్షణ, వేదరక్షణలే మాకు ప్రథమ కర్తవ్యం(ఒకింత ఉద్రిక్తతతో)
ఇటీవల ఇదే బాన్సువాడ పట్టణంలో కొందరు అన్యమతస్తులు హైందవుల పై చేసిన దాడిని ఖండించినవారిలో మొదలు మేమే
బ్యూరో చీఫ్: పాశ్చాత్య పోకడలకు పోతున్న స్త్రీలకు మీరిచ్చే సలహాలు
స్వామి:మేము సలహాలు ఇవ్వము ఖచ్చితమైన ఆజ్ఞలు ఇస్తాం పాటించవలసిన ధర్మములను నిక్కచ్చిగా చెప్తాము
స్త్రీలు తమ పాతివ్రత్య ధర్మాలను కచ్చితంగా పాటించి కుటుంబ వ్యవస్థలను గౌరవించి తద్వారా తన కుటుంబగౌరవాన్ని సమాజంలో ఇనుమడింప చేయాల్సిందే కేవలం స్త్రీ వల్ల మాత్రమే సాధ్యం
అలాగే స్త్రీల పట్ల సహృద్భావం తో మెలిగి ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత నిస్సందేహంగా పురుషునిదే .
పిల్లలు తల్లిదండ్రులను గౌరవిస్తూ వారి అడుగుజాడల్లో నడిస్తే సమాజం బాగుంటుంది.
బ్యూరో చీఫ్:చాలా చక్కగా సెలవిచ్చారు స్వామి మీ సంకల్పం పూర్తిగా నెరవేరాలని కోరుకుంటున్నాం స్వామి ధన్యవాదాలు స్వామి మాకు అవకాశం ఇచ్చి మమ్మల్ని దీవించినందుకు
స్వామీజీ:నారాయణ నారాయణ సర్వే సనాతని సుఖినోభవంతు, అధర్మస్య నాశోస్తు విశ్వస్య కల్యానమస్తు

# 40 ఏళ్లు దాటిన వారు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ అలవాట్లను పాటించాలి



నిద్ర లోపం గట్ (జీర్ణ వ్యవస్థ) బ్యాక్టీరియా సమతౌల్యాన్ని దెబ్బతీస్తూ, రక్తంలో చక్కెర నియంత్రణను క్షీణింపజేసి, శరీరంలో ఇన్ఫ్లమేషన్ను (వాపు) పెంచుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా 40 ఏళ్ల వయస్సు దాటిన తరువాత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన జీవనశైలి అలవాట్లు అనుసరించడం అత్యంత అవసరమని వారు సూచిస్తున్నారు. అలాగే 40 ఏళ్ల వయస్సులో ఆరోగ్యంగా ఉండటానికి పాటించే 7 ముఖ్య అలవాట్లను కూడా వైద్యులు తెలియజేస్తున్నారు. చిన్నచిన్న మార్పులు కూడా దీర్ఘకాల ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతాయని, ఈ అలవాట్లను దినచర్యలో భాగంగా చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.నిద్ర, వ్యాయామం, ఆహారం..మొదటగా, సరైన నిద్రను అత్యంత ప్రాధాన్యమైన అంశంగా తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. రోజుకు 7-8 తగ్గుతుంది.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

శనివారం, ఏప్రిల్ 18, 2026



# అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

**- ఇద్దరి వ్యక్తుల అరెస్ట్**

**ఆత్మకూరు :** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక సీఐ సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . శుక్రవారం ఉదయం పెట్రోలింగ్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ రవీందర్, కామరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఒక ఆశోక్ లేలాండ్ ట్రాలీని గమనించారు. పోలీసులను చూసి వాహనం పారిపోవడానికి ప్రయత్నించడంతో వెంటనే ఆపి తనిఖీ చేశారు.తనిఖీలో వాహనంలో పెద్ద మొత్తంలో పీడీఎస్ బియ్యం ఉండటాన్ని



గుర్తించారు. విచారణలో కామారం గ్రామానికి చెందిన సానబోయిన రాజేష్, అదే గ్రామానికి చెందిన రాధారపు ప్రశాంతులు ఆత్మకూరులో ప్రజల నుంచి కిలోకు రూ.10 చొప్పున బియ్యం కొనుగోలు చేసి, కిలోకు రూ.18కి అక్రమంగా విక్రయించేందుకు తరలిస్తున్నామని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని సీఐ ఆర్. సంతోష్‌కు తెలియజేయడంతో మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో సుమారు 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం 35 సంచులను (రూ.30 వేల )విలువగల స్వాధీనం చేసుకున్నామని, పోలీసులు అదుపులోకి తీసుకుని ఇద్దరు నిందితుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు.అలాగే బియ్యంతో పాటు వాటిని తరలించడానికి ఉపయోగించిన ఆశోక్ లేలాండ్ ట్రాలీని కూడా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

# ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలను ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హాథిరాం నాయక్

**- బోడు లో నిరసనను వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు**

**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలోని బోడులో శుక్రవారం టీజీ జాక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బోడు కాంప్లెక్స్ పరిధిలో బోడులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న టి జీ టి ఇ డబ్ల్యు ఏ రాష్ట్ర అధ్యక్షులు, టీజీ టీటీఫ్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు వి. హాథీరామ్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసినటువంటి పిఆర్సి, పెండింగ్ డీఏలు, సిపిఎస్ రద్దు,ఓ పి ఎస్ అమలు, హెల్త్ కార్డులు, వివిధ రకాల 64 సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో టీజీ జాక్ ఉద్యమ కార్యచరణను ముందుకు తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల అందరినీ కలుపుకొని భవిష్యత్ కార్యాచరణలను ప్రకటిస్తామని హాథిరామ్ హెచ్చరించారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు ఇతర



సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్యల సాధన కోసం రానున్న కాలంలో ఉదృతంగా ఉద్యమిస్తామని ఇప్పటికైనా ఉపాధ్యాయుల సమస్యలను బకాయిలను తీర్చే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బాలాజీ నాయక్, దేవిలాల్,కిషోర్, గిరిబాబు, లక్ష్మణ్, సుమన్, పొట్టెమ్మ,ఉమా, జ్యోతి, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజాన్ని అవమానపరిచిన పార్లమెంటు సభ్యుడు సూర్యని సస్పెండ్ చేయాలి

**- జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్**

**ఇల్లందు న్యూస్ :-** నేడు జరిగిన పార్లమెంటు ప్రత్యేక సమావేశం సందర్భంగా మహిళా బిల్లుపై మాట్లాడకుండా తెలంగాణ విభజనను ఇండియా పాకిస్తాన్ విభజనతో పోల్చి రాజ్యాంగాన్ని నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవగాహన రాహిత్యంతో అవమాన పర్చిన బిజెపి పార్లమెంటు సభ్యుడు తేజస్వి సూర్యను పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణా తల్లి విగ్రహం వద్ద ప్ల కార్డులను ప్రదర్శించి నీరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ బిజెపి పార్లమెంటు సభ్యుడు తేజస్వి సూర్య తెలంగాణ అమరవీరుల త్యాగాలను అవహేళన చేయటమేనని ఈ మాటలను వెనక్కు తీసుకుంటూ బేషరుతు గా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు కోసం బిజెపి కూడా తెలంగాణ జేఏసీలో భాగస్వామిగా ఉండి రోడ్లమీద ఉద్యమాలు చేసింది తెలంగాణ బిల్లుకు పార్లమెంటులో గట్టి మద్దతు దారుని గా నిలిచిందనే కనీస సోయి గూడా లేకుండా ఒక పార్లమెంటు సభ్యులుగా అవగాహన లేకుండా మాట్లాడటం విచారకరమన్నారు. పార్లమెంటులో దాదాపుగా అన్ని పార్టీలు తెలంగాణ బిల్లును సమర్థించాయని, ఈ సభ్యుడు తన



అవగాహన లేమితో వారందరినీ అవమానించినట్టుగానే తాము భావించవలసి వస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడి రాజ్యాంగాన్ని తెలంగాణ ప్రజలను అవమానపరిచిన తేజస్వి సూర్యని పార్లమెంటు నుండి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లోదిండిగాల రాజేందర్ తొ పాటు సుదర్శనం రంగనాథ్, సిలివేరు సత్యనారాయణ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, శీలం రమేష్, పరిచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, అజ్మీరా భావ్ సింగ్, ఎస్.కె గాజి,దాస్యం ప్రమోద్, దేరంగుల పోషం,నాగరాజు నారపాక వసంత రావు, రాచపల్లి శ్రీను, సనా రాజేష్,ఉపేందర్,స్వర్ణ పాక సత్యనారాయణరామ్‌లాల్ పాసిలలిత్ పాసి, శ్రీకాంత్, మల్సూర్, యలమందల వాసు, చిన్నారి, ముత్తయ్య, గడ్డి శ్రీను, అటో పాసి గధే రమేష్,శ్రీనుషేక్ ఇమ్రాన్, గోల్డ్ ఇమ్రాన్, షేక్ కరీం పాషా, చీమల సుజాత, మదర్ బీ, భాగ్య, దమర శ్రీనివాస్, కుంజ సతీష్, మనఘంటి శివ, రసూల్ మాన్య, కిషన్ పాసి వీరభద్రం, శ్రీనివాస రావు కోడి లక్ష్మయ్య, బజారు సత్యనారాయణ,ఖమ్మ, శ్రీకాంత్ యాదవ్, తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాన్ షాప్ ప్రకాష్ కు ఘన నివాళు లర్పించిన ఇల్లందు జెకె వాకర్స్




**ఇల్లందు న్యూస్:-** సౌమ్యుడు మంచి మనిషి వివాద రైహితుడుగా గత 40 సంవత్సరాలుగా ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్లో పాన్ షాప్ ను నడుపుతూ మంచి పేరును పొందిన పాన్ షాప్ ప్రకాష్ జెకె బ్లూ డైమండ్ గ్రౌండ్లో వాకింగ్ చేస్తూ ఒక్కసారిగా కుప్ప కూలి మరణించడం విచారకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి భగవంతుడు అండగా ఉండాలని ఇల్లందు ప్రముఖ సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్, సమాజ హితుడు, సామాజికవేత్త డాక్టర్ సతీష్ ఖండిల్వాల్ పేర్కొన్నారు. శుక్రవారం జెకె బ్లూ డైమండ్ గ్రౌండ్లో జెకె వాకర్స్ రెండు నిమిషంలు మౌనం పాటించి ప్రకాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం నుండి పొట్టచేత పట్టుకొని 15 సంవత్సరాల వయసు లో బతుకుదెరువు కోసం ఇల్లెందు పాత బస్టాండ్ సెంటర్లో చంద్రం పాన్ షాప్ లో పనికి కుదిరాడని, అనంతరం స్వతహాగా పాత బస్టాండ్ లో పాన్ షాప్ పెట్టి ఇల్లందులోనే పెళ్లి చేసుకొని ఇద్దరు ఆడపిల్లల తండ్రి గ 40 సంవత్సరాల పాటు పాన్ షాప్ ను నడుపుతూ కస్టమర్ల అందరి చేత మంచి మనిషిగా మన్ననలను పొందాడని మంచి ఆరోగ్యంతో ఎలాంటి అనారోగ్యం లేని ప్రకాష్ భార్య సమేతంగా జెకె బ్లూ డైమండ్ గ్రౌండ్లో వాకింగ్ చేస్తు ఒక్కసారిగా కుప్పకూలి గుండె నొప్పితో మరణించాడని తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు వున్నారు. ఆడపిల్లలు ఒకరు డిగ్రీ ఫార్మసీ చివరి సంవత్సరం కాగా మరొకరు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఖమ్మంలో చదువుతున్నారు. చనిపోయే రోజు ఇద్దరు కూతుర్లు ఖమ్మంలోనే ఉన్నారు. కిరాయి ఇంట్లో ఉన్న ప్రకాష్ పార్థివ దేహాన్ని వాహనంలో కేరళకు తరలించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్రముఖ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ కోరి,సీనియర్ వాకర్లు యాదగిరి, విశ్వనాధ్, మహేష్, సతీష్,శివ నారాయణ,అప్పలరాజు, మల్లూరు శ్రీనివాస్, దాస్యం సురేంద్రబాబు తదితరులు ఘన నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీపై అపోహలు వద్దు

**- టి. యు. డబ్ల్యూ.జే (ఐ. జే.యూ ) ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ అహ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్**

**ములుగు :** అక్రిడిటేషన్ కార్డుల జారీపై జర్నలిస్టులకు అపోహలు వద్దని, ప్రస్తుతం జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎవ్వరూ నమ్మవద్దని టి యు డబ్ల్యూ జే( ఐ జే యు) ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ అహ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్ లు అన్నారు. శుక్రవారం వారు ములుగు లో మీడియా తో మాట్లాడారు..252జీవో ద్వారా గతంలో మాదిరిగా అందరికీ కార్డులు అందుతాయని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రధాన మీడియాతో పాటు చిన్న పత్రికలకు కార్డులను కుదిస్తారని జరుగుతున్న ప్రచారాన్ని, జర్నలిస్టులలో నెలకొన్న ఆందోళనను మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. గతంతో పోల్చుకుంటే ఈసారి కార్డుల జారీ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని చెప్పారని వెల్లడించారు. మేడారం, రామప్ప వంటి చారిత్రక, దర్శనీయ ప్రదేశాల నుంచి రిపోర్ట్ చేసే విధంగా ఆ ప్రాంతం పేరిట నూతన కార్డులు ఇచ్చేలా ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరూ ఆన్లైన్ చేసుకోవాలని కోరారు.

# నేటి నుండి పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు



**వెంకటాపూర్( ఏప్రిల్ 17):** వెంకటాపూర్ మండల కేంద్రంలో నేటి నుండి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నూనె నరేష్ తెలిపారు. శనివారం ఉదయం 8.00 గంటలకు గణపతి పూజ, పుణ్యాహ వాచనం, గ్రామోత్సవం, సాయంత్రం జలాధి వాసం విగ్రహాన్ని ప్రతిష్టకు ముందు రాత్రంతా పవిత్ర జలంలో ఉంచే కార్యక్రమం, ఆదివారం ఉదయం గణపతి పూజ సామూహిక హోమాలు, సాయంత్రం లక్ష్మీ పూజలు, దాన్యాధివాసం విగ్రహాన్ని ధాన్యంలో ఉంచి పూజించడం. సకల సంపదలు కలగాలని చేస్తారు. సోమవారం ఉదయం 9 గంటల 29 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, వాస్తు పూజ, ప్రాణ ప్రతిష్ట, దిష్టి కుంభం, ఆశీర్వచనం, అమ్మవారి శక్తిని ఆవాహన చేసే యంత్రాన్ని గర్భగుడిలో స్థాపించడం. ఇదే ప్రధాన ఘట్టం. ప్రాణ ప్రతిష్ట అనగా విగ్రహం లోకి దైవత్వాన్ని ఆహ్వానించి విగ్రహానికి ప్రాణం పోసే క్రతువు. మంగళవారం పెద్దమ్మ తల్లి పట్నం, బోనాలు తెలంగాణ సాంప్రదాయం ప్రకారం అమ్మవారికి బోనం సమర్పించి పట్నం పేరుతో ఘనంగా ఊరేగింపు చేస్తారు. అంగరంగ వైభవంగా జరుపబడును. భక్తులందరూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంద వీరమల్లు, చొప్పరి సారయ్య, మత్స్యశాఖ చైర్మన్ అలువాల ఐలయ్య, రెడ్డి మహేందర్, రెడ్డి పరశురాం, మెట్టు సురేష్, అలువాల చిన్న ఐలయ్య, అన్నబోయిన దేవేందర్, మంద బిక్షపతి, నర్ర సతీష్, సాద యాదగిరి, మెడబోయిన అశోక్, పోలు సుధాకర్, అన్న బోయిన సారంగం, మంద రమేష్, యాట నరేష్, రెడ్డి ప్రవీణ్, రాయనవేన మహిపాల్, బమ్మ సతీష్, రెడ్డి అరవింద్, యాట రజనీకర్, గుల్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి కృషి ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల పనివేలలు మార్పు

**- డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహమ్మద్**




**ఇల్లందు న్యూస్:-** సింగరేణి వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతున్న సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల పనివేలలు మార్చాలని గత రెండు రోజులుగా స్థానిక జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య ను కలిసి మాట్లాడడం జరిగిందని, దీంతో స్పందించిన సింగరేణి యాజ మాన్యం స్థానిక డివైజీఎం సివిల్ రవికు మార్ పని వేళలను శనివారం నుంచి ఇల్లందు ఏరియా కాంట్రాక్టు కార్మికుల పనివేలలు మారుస్తున్నట్లు తెలిపారని, ఇది ఎఐటియుసి కృషి ఫలితం అని డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు తెలిపారు. వేసవి ఎండల తీవ్రతను గుర్తించి పనివేలలు మార్చినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం ఓపెన్ కాస్టులలొ పర్మినెంట్ కార్మికుల పనివేలలు మార్చాలని విజ్ఞప్తి చేసారు. కార్మికులకు రెస్టు షెల్టర్ లు ఏర్పాటు చేయాలని, మంచి నీటి సౌకర్యం అందుబాటులో ఉంచాలని తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని వారు కోరారు.

# ఇల్లందు శాఖా గ్రంధాలయానికి 8 వేల విలువైన కాంపిటేటివ్ పుస్తకాలను బహుమతిగా అందజేసిన ఉపాధ్యాయురాలు స్వప్న



**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు స్వప్న ఎనిమిదివేల విలువైన కాంపిటేటివ్ పుస్తకాలను ఇల్లందు జే కే శాఖ గ్రంధాలయానికి బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ రుక్మిణి గ్రంథాలయ సంస్థ తరఫున లైబ్రరీ విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు

# అక్రమ బెట్టింగ్, జూదంపై కేంద్రం ఉక్కుపాదం- 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లు బ్లాక్




అక్రమ జూదం, బెట్టింగ్‌కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టిన ప్రభుత్వం శుక్రవారం 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లను నిలిపివేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్ వంటి క్యాసినో గేమ్స్, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజ్ వేదికలు, సట్టా-మట్కా నెట్‌వర్క్‌లు, రియల్-మనీ కార్డ్ గేమ్స్‌తో అనుసంధానించి ఉన్నాయి.
ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 8,400 చట్టవిరుద్ధమైన వెబ్‌సైట్‌లు, యాప్‌లను నిరోధించింది. వీటిలో అత్యధికంగా సుమారు 4,900 వెబ్?సైట్?లు, యాప్?లను ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నిషేధించారు. ఈ చట్టాన్ని గతేడాది పార్లమెంట్ ఆమోదించగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ఇది చట్టంగా మారింది. ఈ చట్టానికి 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025' అని పేరు పెట్టారు. ఆన్‌లైన్ రియల్-మనీ గేమ్‌లపై పూర్తి నిషేధాన్ని విధిస్తూనే, ఇ-స్పోర్ట్స్ అండ్ సోషల్ గేమ్‌లలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే ఈ కొత్త చట్టం ముఖ్య ఉద్దేశం. అదృష్టం, నైపుణ్యం లేదా రెండింటి కలయికతో కూడిన ఆన్‌లైన్ మనీ గేమ్?లకు అనుమతి లేదని ఈ చట్టం స్పష్టంగా పేర్కొంటుంది. అటువంటి ఆటలకు ప్రకటనలు చేయడం, ప్రోత్సహించడం లేదా మరే రూపంలోనైనా సౌకర్యాలను కల్పించడంపై కూడా నిషేధం విధించారు. బ్యాంకులు, చెల్లింపు వ్యవస్థలు ఈ కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలను ప్రాసెస్ చేయకుండా నిరోధించారు. ఐటీ యాక్ట్, 2000 ప్రకారం, చట్టవిరుద్ధమైన ప్లాట్‌ఫారమ్‌లను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి: మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈులను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి: మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రెండూ విధించవచ్చు. రెండోసారి నేరం చేసినట్లయితే, కనీసం మూడేళ్ల జైలు శిక్ష (దీనిని ఐదేళ్ల వరకు పొడిగించవచ్చు), కనీసం ఒక కోటి రూపాయల జరిమానా (దీనిని రెండు కోట్ల రూపాయల వరకు పెంచవచ్చు) శిక్షగా విధించవచ్చు.
ఇటువంటి ఆటలను ప్రచారం చేస్తే, గరిష్ఠంగా రెండేళ్ల జైలు శిక్ష లేదా 50 లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.
మరోసారి నేరం రుజువైతే లేదా నేరస్తుడిగా తేలితే శిక్ష, జరిమానా రెండింటినీ మరింత పెంచవచ్చు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. చట్టవిరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్న సుమారు 300 ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లను నిషేధిస్తూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలో యువత భవిష్యత్తును, ప్రజల ఆర్థిక భద్రతను దెబ్బతీస్తున్న ఇటువంటి ప్లాట్‌ఫారమ్‌లపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రభుత్వం తాజా క్రాక్‌డౌన్ చేపట్టింది. రిపబ్లిక్ వరల్డ్ కథనం ప్రకారం.. నిషేధానికి గురైన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ సైట్లు, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్‌ను అందించే క్యాసినో యాప్‌లు, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజీలు, సట్టా, మట్కా నెట్‌వర్క్‌లతో పాటు డబ్బుతో ఆడే పేకాట, ఇతర కాసినో గేమ్స్ ఉన్నాయి

# ప్రేమకూ హద్దుండాలి - లేదంటే అలుసైపోతారట!



ప్రేమ, పెళ్లి లాంటి బంధాలు నిలబడాలంటే ఒకరినొకరు అర్థం చేసుకుంటూ సాగాలి. ఈ క్రమంలో చిన్నచిన్న తప్పులను క్షమించడం ఎంతో అవసరం. అది లేకుంటే నిరంతం గొడవలు, మనస్పర్థలతో జీవితం నరకం అవుతుంది. అయితే, ఈ మన్నించడం మరీ ఎక్కువైతే చివరికి మనకు మనం మిగలకుండా జీవితాన్ని కోల్పోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో బంధాలు బాగుండాలంటే సర్దుకుపోవాలి, కానీ దానికి ఓ హద్దు ఉంటుందని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!
ఎల్లలు లేని ప్రేమ చూపిస్తున్నారా? : ఎవరి మీదైనా చెప్పలేనంత ప్రేమ ఉండడం మంచిదే. ఏదీ ఆశించకుండా ప్రేమించడం గొప్ప విషయం. కానీ, ఆ ప్రేమను అవతలి వాళ్లు అలుసుగా తీసుకోకుండా చూసుకోవాలంటున్నారు నిపుణులు. కలకాలం కలిసుండాలంటే ప్రేమతో పాటు ఒకరిపై ఒకరికి నమ్మకం, గౌరవం కూడా అవసరమని చెబుతున్నారు. ఎదుటి వారు మిమ్మల్ని కించపరిచే సందర్భాల్లో కూడా, వారిపై ఉన్న విపరీతమైన ప్రేమ కారణంగా మౌనంగా ఉండడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఈ క్రమంలో మీ సహనానికి హద్దులు ఉన్నాయని అవతలి వారితో నిస్సంకోచంగా చెప్పాలని సలహా ఇస్తున్నారు." దాంపత్య బంధం" నిత్యనూతనంగా ఉండాలా? - ఈ సలహాలు పాటిస్తే మంచిదంటున్న నిపుణులు!అందరికీ అదే మంత్రం వద్దు : మానవత్వం తెలిసిన వారిలో ఏవైనా చిన్నచిన్న లోపాలు ఉంటే మన సహనం, ప్రేమతో మార్చవచ్చు. కానీ, ఒక మృగంలా ఆలోచించే, ప్రవర్తించే వారిని అతిగా క్షమించడం అస్సలు మంచిది కాదంటున్నారు నిపుణులు. మీ పట్ల తరచూ అనుచితంగా ప్రవర్తించినా, మీపై శారీరకంగా దాడి చేసినా క్షమించవద్దని చెబుతున్నారు. అటువంటి వారు మీ మంచితనం వల్ల మారకపోగా, మీ ప్రేమను అసమర్థతగా భావిస్తారని పేర్కొంటున్నారు.
ముందే కళ్లు తెరవండి : మీరు ప్రేమించే వారి ప్రవర్తనా, ప్రాధాన్యాలు మారుతున్నప్పుడు గమనించండి. ఎప్పుడూ ఒకేలా ఉండడం, ఎలాంటి పరిస్థితుల్లో అయినా అదే గౌరవం, ప్రేమ చూపడం ఎవరి వల్లా సాధ్యం కాదు. కానీ, ముఖ్యమైన సందర్భాలలో కూడా మిమ్మల్ని తరచూ మర్చిపోతుంటే, నిర్లక్ష్యం చేస్తుంటే ఎప్పటిలా క్షమించేయడం మంచిది కాదంటున్నారు నిపుణులు. వారి లైఫ్?లో మీ స్థానం గురించి ప్రశ్నించమని చెబుతున్నారు. మీరు అనుభవించే మానసిక ఒత్తిడిని వారితో పంచుకోమంటున్నారు. ఇలాంటి సున్నితమైన విషయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల మీ లైఫ్?లో మీకు తెలికుండానే చేజారే అవకాశం ఉందని వివరిస్తున్నారు. ఇవీ గమనించండి : భార్యభర్తల మధ్య అనుబంధం విషయంలో కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. అనవసరమైన వాదనలు ఇష్టపడని వారు అవతలి వారు ఏం చేసినా చూసీ చూడనట్టు ప్రవర్తిస్తారని నిపుణులు చెబుతున్నారు. కానీ, లోలోపల ఆ అసంతృప్తి వారిని చాలా కుంగదీస్తుందని పేర్కొంటున్నారు. దీనివల్ల దంపతులిద్దరి మధ్య అగాథం ఏర్పడుతుందని తెలియజేస్తున్నారు. అలాంటి వారు తమ వివాహ జీవితాన్ని ఆస్వాదించలేరని సూచిస్తున్నారు. కొంతమంది పెళ్లైన కొత్తలో తమ భాగస్వామిపై ఉన్న విపరీతమైన ప్రేమతో తాము అంగీకరించలేని విషయాలను కూడా క్షమించేస్తారని నిపుణులు చెబుతున్నారు. అదే, అలుసుగా తీసుకుని అవతలివారు తమ ప్రవర్తన కష్టం కలిగిస్తుందని తెలిసినా మారరని తెలియజేస్తున్నారు. అప్పుడప్పుడూ తప్పులు చేసే భాగస్వామిని క్షమించిన వారి దాంపత్యం చాలా అన్యోన్యంగా సాగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒకరిపై ఒకరికి నమ్మకం, ప్రేమమీరు అనుభవించే మానసిక ఒత్తిడిని వారితో పంచుకోమంటున్నారు. ఇలాంటి సున్నితమైన విషయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల మీ లైఫ్?లో మీకు తెలికుండానే చేజారే అవకాశం ఉందని వివరిస్తున్నారు. ఇవీ గమనించండి : భార్యభర్తల మధ్య అనుబంధం విషయంలో కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. అనవసరమైన వాదనలు ఇష్టపడని వారు అవతలి వారు ఏం చేసినా చూసీ చూడనట్టు ప్రవర్తిస్తారని నిపుణులు చెబుతున్నారు. కానీ, లోలోపల ఆ అసంతృప్తి వారిని చాలా కుంగదీస్తుందని పేర్కొంటున్నారు. దీనివల్ల దంపతులిద్దరి మధ్య అగాథం ఏర్పడుతుందని తెలియజేస్తున్నారు. అలాంటి వారు తమ వివాహ జీవితాన్ని ఆస్వాదించలేరని సూచిస్తున్నారు. కొంతమంది పెళ్లైన కొత్తలో తమ భాగస్వామిపై ఉన్న విపరీతమైన ప్రేమతో తాము అంగీకరించలేని విషయాలను కూడా క్షమించేస్తారని నిపుణులు చెబుతున్నారు. అదే, పెరుగుతాయని పేర్కొంటున్నారు. అటువంటి వారు తమ వైవాహిక జీవితంలో సంతృప్తిగా ఉండే అవకాశం ఉందంటున్నారు. అదే, నిరంతరం ఒకరు తప్పులు చేయడం, మరొకరు దాన్ని క్షమించడం అలవాటైన జంటలు దాంపత్య జీవితంపై విరక్తితో పాటు విపరీతమైన మనోవ్యథను ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందంటున్నారు.

# లక్ష్మీదేవిని ఉసిరికాయతో ఆరాధిస్తే అఖండ ఐశ్వర్యం- పూజ చేసుకోండిలా!





శ్రీ మహాలక్ష్మీదేవికి ఉసిరికాయ అత్యంత ప్రీతికరమైనది. సనాతన సంప్రదాయం లో ఉసిరికను శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా భావించి పూజిస్తారు. ఒక పేద ఇల్లాలు ఎండిన ఉసిరికను ఆదిశంకరులు దానం చేసినందుకు లక్ష్మీదేవి సంతోషించి ఆమె ఇంట్లో బంగారు ఉసిరికలను కురిపించిన వైనం మనకు తెలిసిందే! ఇక అమావాస్య తిథి అంటే లక్ష్మీదేవికి ఎంతో ప్రీతికరం. శుక్రవారం అమావాస్య రెండు కలిసి వచ్చిన రోజు లక్ష్మీదేవికి ఉసిరికలతో చేసే పూజతో అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని శాస్త్రం చెబుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం, అమావాస్య రెండూ ఎప్పుడు కలిసి వచ్చాయి? ఆ రోజు లక్ష్మీదేవి అనుగ్రహం కోసం ఉసిరికలతో ఎలా పూజ చేయాలి అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం. శుక్రవారం - అమావాస్య ఇంతకంటే మంచి రోజు మరోటి ఉంటుందా? ఏప్రిల్ 17, శుక్రవారం అమావాస్య తిథి రెండూ కలిసి రావడం వలన ఈ రోజు లక్ష్మీదేవి పూజకు విశిష్టమైనదని పండితులు చెబుతున్నారు. ఇలా రెండు కలిసి వచ్చిన రోజు మాత్రమే కాకుండా శుక్రవారం రోజుల్లో సాయంత్రం వేళ ఉత్తర భారతదేశంలో శ్రీ మహాలక్ష్మీదేవికి ఉసిరికాయ దీపాలను వెలిగిస్తారు. దీనివల్ల శ్రీ మహాలక్ష్మీదేవి కరుణాకటాక్షాలు, అనుగ్రహం కలుగుతుందని వారి ప్రగాఢ విశ్వాసం. ఇక శుక్రవారం అమావాస్య కలిసి వచ్చిన ఈ పవిత్రమైన రోజున లక్ష్మీదేవికి ప్రీతికరమైన ఉసిరికలతో ఎలా ఆరాధించాలో చూద్దాం. శుక్రవారం సంధ్య సమయంలో ఉసిరికాయ దీపంతో శ్రీమహాలక్ష్మీదేవికి హారతి సమర్పిస్తే ఇంట్లో ఉన్న దరిద్రం సమూలంగా నశిస్తుంది. శుక్రవారం సాయంత్రం లక్ష్మీదేవి సమక్షంలో ఆవు నెయ్యితో దీపారాధన చేసి ఆది శంకరాచార్యుల వారు రచించిన కనకధారా స్తోత్రాన్ని మూడు సార్లు పఠించాలి. తరువాత ఉసిరికాయ గుజ్జు, బెల్లంతో తయారు చేసిన బొబ్బట్లు కానీ, ఉసిరికాయ పంచదారతో చేసిన హల్వా కానీ శ్రీ మహాలక్ష్మీదేవికి నివేదించడం వల్ల శ్రీ మహాలక్ష్మీ దేవి అనుగ్రహంతో సిరిసంపదలు నట్టింట్లో తాండవమాడుతాయి.
అమావాస్య శుక్రవారం కలిసి వచ్చిన రోజు ఇంట్లో కానీ, ఆలయంలో కానీ శ్రీలక్ష్మి గణపతి హోమాన్ని జరిపించి, హోమం పూర్ణాహుతి లో ఉసిరికాయను సమర్పించడం వలన నవనిధులు లభిస్తాయి.
అప్పుల బాధ నుంచి విముక్తి బయటపడాలంటే శ్రీ మహాలక్ష్మి దేవి ఆలయంలో ఉసిరికాయ మీద నెయ్యితో తడిపిన వత్తులు వేసి దీపాలు వెలిగించాలి. శుక్రవారం రోజు ఉసిరికాయ గుజ్జుతో తయారు చేసిన పులిహోర, ఉసిరికాయ పచ్చడి శ్రీ మహాలక్ష్మీదేవికి నైవేద్యంగా నివేదించిన తరువాత ముత్తయిదువులకు వాయనం ఇస్తే రావనుకున్న మొండి బకాయిలు సైతం వసూలు అవుతాయి.
కొందరు నిష్ఠాగరిష్టులు ఇంట్లో శ్రీచక్రాన్ని ఉంచి పూజలు చేస్తుంటారు. అలాంటివారు ఉసిరికాయను శ్రీలక్ష్మీదేవి 'శ్రీ' చక్రానికి నైవేద్యంగా నివేదించిన తరువాత దాన్ని అందరికీ పంచితే ఇంట్లో సిరి సంపదలు వృద్ధి చెందుతాయి. శుక్రవారం అమావాస్య కలిసి వచ్చిన రోజు ఉదయాన్నే నిత్య పూజ పూర్తయ్యాక శ్రీ మహాలక్ష్మీదేవి కవచం, లక్ష్మీదేవి హృదయ స్తోత్రాన్ని పఠించిన తరువాత ఉసిరికాయను దానం చేస్తే కొన్ని తరాల నుంచి బాధిస్తున్న దరిద్రం నుంచి విముక్తి పొంది లక్ష్మీ కటాక్షానికి నోచుకుంటారు. శుక్రవారం రోజు ఉదయాన్నే లక్ష్మీదేవికి తామర పూలు సమర్పించి అనంతరం శ్రీ సూక్తం పఠించాలి. అటు తరువాత శ్రీ మహాలక్ష్మీ దేవికి ఉసిరికాయ, పాలు నైవేద్యంగా నివేదిస్తే ఇంట్లో వృథా ఖర్చులు తగ్గి ఆదాయం వృద్ధి చెందుతుంది. ఉసిరికాయ చెట్టుకి ప్రతి శుక్రవారం పూజ చేసిన తరువాత నీళ్లు పోస్తూ నమస్కరిస్తే ఆ ఇంట్లో ఎప్పుడూ సిరుల తల్లి స్థిర నివాసం ఉంటుంది. ప్రతిరోజూ రోజూ పూజ చేసే ప్రదేశంలో శంఖం పక్కన ఈశాన్య దిశగా ఉసిరికాయని పెట్టినట్లయితే కుటుంబంలో ప్రశాంతత, శాంతి నెలకొంటాయి. ఉసిరికాయ ఊరగాయను ఇరుగు పొరుగు వారికి కానీ, బంధువులకు కానీ పంచితే కుటుంబ కలహాలు తొలగిపోయి ఇంట్లో సుఖసంతోషాలు, శాంతి చేకూరి ప్రశాంతమైన జీవనాన్ని సాగిస్తారు. శుక్రవారం రోజు ఉసిరికాయను డబ్బులు భద్రపరిచే స్థలంలో ఉంచినట్లయితే ధనం వృద్ధి చెందుతుంది. ఇలా ఉంచిన ఉసిరికాయ ఎండి పోయాక పారే నీటిలో కలిపి మరో కొత్త ఉసిరికాయను పెడుతూ ఉండాలి. శుక్రవారం సాయంత్రం తులసికోట ముందు ఉసిరికాయ దీపాలను వెలిగించినట్లయితే ఆకస్మిక ధనలాభాలు కలుగుతాయి.
వివాహం కావాల్సిన కన్యలు శుక్రవారం ముత్తైదువులకు తాంబూలంలో ఉసిరికాయలు ఉంచి తాంబూలం ఇచ్చి నమస్కరించి ఆశీర్వాదం తీసుకుంటే సిరిసంపదలు ఉన్న ఇంట్లోని వరునితో వివాహం జరుగుతుంది. వ్యాపారంలో డబ్బు ఉంచే ప్రదేశంలో ఉసిరికాయను ఉంచితే ధనం ఎన్నటికీ తరగదు. అన్ని కార్యాలలో జయం, వ్యాపారంలో అధిక లాభాలు సిద్ధిస్తాయి. రానున్న శుక్రవారం అమావాస్య రోజు మనం కూడా శ్రీలక్ష్మి దేవిని ఉసిరికాయలతో పూజిద్దాం. అష్టైశ్వర్యాలు పొందుదాం. ఓం శ్రీ మహాలక్ష్మీదేవ్యై నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని

# జెన్ జీల నయా ట్రెండ్ - ట్రావెలింగ్‌లోనూ తమదైన మార్క్?!



ఈ తరం యువత విహారయాత్రల్లోనూ కొత్తదనం వెతుక్కుంటున్నారు. సందర్శక ప్రాంతాలకు వెళ్లామా, చూసొచ్చామా అని కాకుండా, ప్రత్యేకమైన ఇష్టాయిష్టాలు, అభిరుచులను పరిగణనలోకి తీసుకొని విహారయాత్రలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రావెలింగ్‌లోనూ కొత్త ట్రెండ్స్ కొనసాగుతున్నాయి. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!
టెక్ డ్రైవ్ ట్రావెల్ : ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లాలనుకుంటే ముందుగానే ఇంటర్నెట్, గూగుల్ యాప్?, ఏఐని ఉపయోగించి అక్కడ చూడాల్సిన ప్రాంతాలను వర్చువల్?గా చూసేస్తున్నారు. ఆ మేరకు ట్రావెలింగ్?కు ప్లాన్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లినప్పుడు గైడ్? లేదా స్థానికుల నుంచి సాయం తీసుకోకుండా యాప్స్ ద్వారా భాషను అర్థం చేసుకుంటున్నారు.
***ఆఫ్ గ్రిడ్ :*** బాగా ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను చూడటానికే చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే, జెన్? జీలు మాత్రం అలాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ఆసక్తి చూపట్లేదు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని, ఎవరికీ పెద్దగా తెలియని చోట్లకి వెళ్లాలనుకుంటున్నారు. చిన్న వయసులోనే చర్మం ముడతలు పడుతోందా? - ఈ నేచురల్? టిప్స్? పాటిస్తే
**ప్యాషన్ :** హాలిడేస్ వచ్చాయని ఏదో ఒక ప్రాంతానికి వెళ్లొద్దామనే ఆలోచనను పక్కన పెట్టేస్తున్నారు. వారి ఇష్టాయిష్టాలు, అభిరుచికి తగిన ప్రాంతాన్ని వెతికి మరీ వెళ్తున్నారు. కొందరైతే సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడానికి, ప్రశాంతతం కోసం కొన్ని ప్రదేశాలను ఎంపిక చేసుకని మరీ విహారయాత్రలకు వెళ్తున్నారు.
**క్వైట్‌కేషన్ :** వృత్తి ఉద్యోగాల్లో పని ఒత్తిడికి గురవుతున్న వారంతా ప్రపంచానికి, డిజిటల్ వినియోగానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో సేదతీరాలని భావిస్తున్నారు. అందుకే, ప్రజలు ఉండని ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు ఎంచుకుంటున్నారు. అన్ని ఒత్తిళ్లను పెట్టి విశ్రాంతి తీసుకుంటున్నారు.
**రోడ్ ట్రిప్స్ :** రైలు, విమానాల్లో విహారయాత్రకు వెళ్లడం ఓల్డ్? ఫ్యాషన్ అంటున్నారు జెన్?జీ. ఈ తరం యువత ఎంత దూరమైనా సొంత బైకులు, కార్లులో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. దారి పొడవునా కొత్త ప్రదేశాలను సందర్శిస్తూ తమను తాము తెలుసుకోవాలని భావిస్తున్నారు.
**సెట్ జెట్టింగ్ :** సినిమాల్లో చూపించే కొన్ని లొకేషన్స్ అందరిని అబ్బురపరిచేలా ఉంటాయి. కథలు, నవలల్లోని ప్రాంతాల గురించి వివరిస్తుంటారు. అలాంటి ప్రాంతాలను చూడటానికి ఈ తరం యువతీ యువకులంతా ఆసక్తి చూపిస్తున్నారు. టైం దొరికితే చాలు, ఆయా ప్రాంతాలకు బ్యాగ్ సర్దుకొని బయలుదేరుతున్నారు.
అడ్వెంచర్ ఈ తరం యువత సాహసకృత్యాలు చేసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. అందుకే, రోజూ చేసే పనులకు బ్రేక్ ఇచ్చి అడ్వెంచర్ ట్రావెలింగ్ చేస్తున్నారు. ట్రెక్కింగ్, హైకింగ్, మౌంటెన్ క్లైంబింగ్, స్కూబా డైవింగ్, స్కై డైవింగ్.. ఇలా సాధారణ జీవితానికి భిన్నంగా, కొత్త ప్రదేశాలను సందర్శించడం లేదా కొత్త పనులు చేయడం వల్ల కలిగే అనుభూతిని ఆస్వాదిస్తున్నారు.

# వాంఖడేలో 'డికాక్' విధ్వంసం..



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబైలోని వాంఖడే స్టేడియం మరోసారి పరుగుల పండగకు వేదికైంది. పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న కీలక పోరులో ముంబై ఇండియన్స్ బ్యాటర్లు శివాలెత్తారు. ముఖ్యంగా ఓపెనర్ క్వింటన్ డికాక్ తనదైన శైలిలో విధ్వంసం సృష్టించడంతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్‌కు ఓపెనర్ క్వింటన్ డికాక్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్ నుంచే పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడిన అతను, మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపించాడు. అద్భుతమైన టైమింగ్‌తో ఆడుతూ కేవలం కొద్ది బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్నాడు. మొత్తం 112 పరుగులు చేసిన డికాక్, వాంఖడే ప్రేక్షకులను తన బ్యాటింగ్‌తో ఉర్రూతలూగించాడు. డికాక్ ఒకవైపు పంజాబ్ బౌలర్లను ఊచకోత కోస్తుంటే, మరోవైపు యువ ఆటగాడు నమన్ ధిర్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన నమన్, 50 పరుగులతో అర్ధసెంచరీ సాధించి ముంబై భారీ స్కోరు సాధించడంలో తన వంతు సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ముంబై స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో స్టార్ పేసర్ అర్షదీప్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ముంబై బ్యాటర్లు అటాకింగ్ చేస్తున్నప్పటికీ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో 3 వికెట్లు పడగొట్టి ముంబైని కొంతవరకు నియంత్రించాడు. మిగిలిన బౌలర్లలో జాన్సన్ మరియు శశాంక్ తలో వికెట్ తీసుకున్నారు. అయితే, డికాక్ సెంచరీ దాటికి పంజాబ్ బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. విజయానికి 196 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగనున్న పంజాబ్ కింగ్స్‌కు ఇది కచ్చితంగా సవాల్‌తో కూడుకున్నదే. వాంఖడే పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో పంజాబ్ బ్యాటర్లు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. భారీ ఛేజింగ్‌ను ఎదుర్కోవడంలో పంజాబ్ ఓపెనర్ల పాత్ర కీలకం కానుంది.

# కోహ్లీని కాదని ప్రదీప్ సాంగ్వాన్‌ను తీసుకున్న ఢిల్లీ



టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంటే ఇప్పుడు ఒక బ్రాండ్. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు అతను వెన్నెముక. అయితే, 2008లో జరిగిన మొట్టమొదటి ఐపీఎల్ వేలంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్) కోహ్లీని కాదని ప్రదీప్ సాంగ్వాన్‌ను ఎంచుకోవడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆ నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణాలను వెల్లడించాడు. జట్టులో బ్యాటర్లు ఎక్కువగా ఉండటం వల్లే కోహ్లీని తీసుకోలేకపోయామని సెహ్వాగ్ స్పష్టం చేశారు. సెహ్వాగ్ మాటల ప్రకారం.. 2008లో ఢిల్లీ జట్టులో ఓపెనర్లుగా తాను, గౌతమ్ గంభీర్ ఉండేవాళ్లమని, తమ టీమ్‌లోనే శిఖర్ ధావన్, తిలకరత్న దిల్షాన్ కూడా ఉన్నారని గుర్తు చేశాడు. వారు కూడా ఓపెనర్లే అయినప్పటికీ, తాను గంభీర్ ఓపెనింగ్ చేయడం వల్ల వారిని మూడు, ఐదు స్థానాల్లో ఆడించాల్సి వచ్చేదని తెలిపాడు. నాలుగో స్థానంలో మనోజ్ తివారీ ఉండేవాడని, ఇలా టీమ్ మొత్తం టాప్ ఆర్డర్ బ్యాటర్లతో నిండిపోయిందని పేర్కొన్నాడు. ఆ సమయంలో విరాట్ కోహ్లీ కూడా టాప్ ఆర్డర్‌లోనే బ్యాటింగ్ చేసేవాడని, అతన్ని ఎక్కడ ఆడించాలో తమకు అర్థం కాలేదని సెహ్వాగ్ వివరించాడు. జట్టులో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా, బౌలింగ్ లో లోటు ఆ సమయంలో కనిపించిందని సెహ్వాగ్ అన్నాడు. విరాట్ కోహ్లీని టీమ్‌లోకి తెచ్చేంత ఖాళీ తమ బ్యాటింగ్ లైన్ అప్‌లో లేదని, తమకు అప్పుడు ఒక మంచి బౌలర్ అవసరం పడిందని తెలిపాడు. అందుకే కోహ్లీని వదిలేసి ఎడమచేతి వాటం పేసర్ ప్రదీప్ సాంగ్వాన్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నామని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. ఆ వేలంలో ఆర్సీబీ కోహ్లీని కేవలం రూ. 12 లక్షలకే దక్కించుకుంది. ఆ తర్వాత కోహ్లీ చరిత్ర సృష్టించడం అందరికీ తెలిసిందే. ఇక వేలం సమయంలో ఢిల్లీకి సెహ్వాగే కెప్టెన్ గా ఉండి, జట్టు మేనేజ్మెంట్ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మరోవైపు గత 19 ఏళ్లుగా కోహ్లీ ఒకే జట్టు తరపున ఆడుతుండటం విశేషం. ఢిల్లీ వదులుకున్న కోహ్లీ, బెంగళూరు జట్టుకు ప్రాణప్రదంగా మారాడు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 272 మ్యాచ్‌లు ఆడిన విరాట్ ఏకంగా 8,889 పరుగులు సాధించాడు. ఇందులో 8 సెంచరీలు, 65 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో కూడా కోహ్లీ తన విశ్వరూపం చూపిస్తున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లోనే రెండు హాఫ్ సెంచరీలతో కలిపి 228 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో అందరికంటే ముందున్నాడు. ఒకవేళ ఆరోజు ఢిల్లీ కోహ్లీని తీసుకుని ఉంటే, ఆ టీమ్ చరిత్ర మరోలా ఉండేదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఇక ఐపీఎల్ మొదలై 19 ఏళ్లు గడుస్తున్నప్పటికీ గతేడాదే ఆర్సీబీ తొలి టైటిల్ నెగ్గగా, ఢిల్లీ మాత్రం ఇప్పటివరకు రన్నరప్ తో సరిపెట్టుకుంది.

# గుజరాత్ టైటాన్స్‌కు బిగ్ షాక్..

- టోర్నీ నుంచి టామ్ బాంటన్ ఔట్!



ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టులోని స్టార్ ప్లేయర్, జోస్ బట్లర్ దేశస్థుడైన ఇంగ్లాండ్ బ్యాటర్ టామ్ బాంటన్ గాయం కారణంగా ప్రస్తుత సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. వేలి గాయంతో బాధపడుతున్న టామ్ బాంటన్ టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని ఐపీఎల్ అధికారికంగా శుక్రవారం ప్రకటించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందు ఈ వార్త శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ జట్టును కలవరపెడుతోంది.టామ్ బాంటన్ స్థానాన్ని భర్తీ చేసేందుకు గుజరాత్ టైటాన్స్ వేగంగా పావులు కదిపింది. దక్షిణాఫ్రికాకు చెందిన యువ వికెట్ కీపర్, బ్యాటర్ కానర్ ఎస్టర్‌హుజెన్‌ను బాంటన్ రీప్లేస్‌మెంట్‌గా జట్టులోకి తీసుకుంది. కేవలం రూ. 75 లక్షల బేస్ ధరతో ఎస్టర్‌హుజెన్ గుజరాత్ జట్టులో చేరాడు. 24 ఏళ్ల ఈ యువ ప్లేయర్ ఐపీఎల్‌లో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. టామ్ బాంటన్ దూరం కావడంతో వచ్చిన లోటును ఈ యువ సంచలనం ఏ మేరకు భర్తీ చేస్తాడన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దక్షిణాఫ్రికా క్రికెట్‌లో కానర్ ఎస్టర్‌హుజెన్ స్టార్‌గా పేరు తెచ్చుకున్నాడు. గత నెలలో న్యూజిలాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ద్వారా కానర్ ఎస్టర్‌హుజెన్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎస్టర్‌హుజెన్.. రెండుసార్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులను గెలుచుకోవడమే కాకుండా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా కూడా నిలిచాడు. దక్షిణాఫ్రికా 1-2తో వెనుకబడిన స్థితి నుంచి సిరీస్‌ను 3-2తో గెలవడంలో అతను కీలక పాత్ర పోషించాడు.ఐపీఎల్ టోర్నమెంట్ అత్యంత కీలక దశకు చేరుకుంటున్న సమయంలో ఈ మార్పు చోటుచేసుకోవడం గమనార్హం. గుజరాత్ టైటాన్స్ తమ తదుపరి మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆడనుంది. ఈ హోమ్ మ్యాచ్‌కు ముందే కొత్త ఆటగాడు జట్టుతో చేరనుండటం గిల్ సేనకు కొంత ఊరటనిచ్చే విషయమే. దక్షిణాఫ్రికాలో తన సత్తా చాటిన ఈ యువ హిట్టర్, భారత గడ్డపై ఐపీఎల్ అరంగేట్రంలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో చూడాలి.


# హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ఆశించిన స్థాయిలో లేదు

**హార్దిక్ పాండ్యాపై మనోజ్ తివారీ విమర్శలు**



ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్ జట్టు వరుస పరాజయాలతో సతమతమవుతోంది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే ఒక్క విజయాన్ని నమోదు చేసిన ముంబై ఇండియన్స్.. పాయింట్ల పట్టికలో అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉంది. గురువారం పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఘోరంగా ఓడిపోవడంతో కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుపై మాత్రమే ముంబై ఇండియన్స్ విజయం సాధించింది.ముంబై ఇండియన్స్ వైఫల్యాలపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఘాటుగా స్పందించారు. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ఆశించిన స్థాయిలో లేదని.. జట్టును ముందుండి నడిపించడంలో హార్దిక్ విఫలమవుతున్నాడని విమర్శించారు. రోహిత్ శర్మ సారథ్యంలో ముంబై జట్టు 2013 నుంచి 2023 మధ్య 5 ట్రోఫీలను గెలుచుకుందని గుర్తు చేసిన మనోజ్ తివారీ.. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించడం ద్వారా ఫ్రాంచైజీ పెద్ద అన్యాయం చేసిందని అభిప్రాయపడ్డారు."హార్దిక్ పాండ్యా తనంతట తానుగా కెప్టెన్సీ బాధ్యతల నుంటి తప్పుకుని, తిరిగి రోహిత్ శర్మకు పగ్గాలు అప్పగించాలి" అని మనోజ్ తివారీ సూచించారు. గత రెండేళ్లుగా ముంబైకి ట్రోఫీ రాలేదని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఈ ఏడాది కూడా అదే పునరావృతమయ్యేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జట్టులో ఐకమత్యం లోపించిందని, కెప్టెన్ నిర్ణయాలు సరిగ్గా లేవని ఆయన కుండబద్దలు కొట్టారు.పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ తీసుకున్న నిర్ణయాలను మనోజ్ తివారీ తప్పుబట్టారు. విధ్వంసకర బ్యాటర్ షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్‌ను కాదని, హార్దిక్ తనను తాను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు ప్రమోట్ చేసుకోవడం వల్ల జట్టు నష్టపోయిందని విమర్శించారు. అలాగే జస్ప్రీత్ బుమ్రాతో మొదటి ఓవర్ వేయించకపోవడం.. ఫామ్‌లో లేని దీపక్ చాహర్‌కు బంతిని ఇవ్వడం వంటి వ్యూహాత్మక లోపాలు ముంబై ఓటమికి కారణమయ్యాయని ఆయన విశ్లేషించారు.

# కోహ్లీ ఒక్క లైక్‌తో సోషల్ మీడియాలో ట్రెండ్



ఒకే ఒక్క లైక్... సోషల్ మీడియానే షేక్ చేస్తోంది. ఇండియన్ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ తాజాగా మోడల్ లిజ్‌లాజ్ పోస్ట్ లైక్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై నెటిజన్లు నెట్టింట మీమ్స్‌తో హల్చల్ చేస్తున్నారు. ఒక్కసారిగా సదరు మోడల్ పేరు నెట్టింట ట్రెండ్ అయిపోయింది. ఇన్‌ఫ్లుయెన్సర్ లిజ్‌లాజ్ పోటోలతో కూడిన పోస్టును కోహ్లీ లైక్ చేయడం వైరల్‌గా మారింది. ఆమెను ఫాలో కానప్పటికీ లైక్ కొట్టడం చర్చనీయాంశమైంది. జర్మనీకి చెందిన ఈమె 'గోల్డెన్ అవర్ షాట్స్' అంటూ తన ఫోటోలను షేర్ చేసింది. జనవరి 30న పెట్టిన ఈ పోస్టుకు కోహ్లీ లైక్ కొట్టినట్లు కనిపించింది. దీన్ని ఆయన అభిమానులు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. అయితే, ఇది అనుకోకుండా జరిగిందా అల్గారిథమ్ వల్ల జరిగిందా అంటూ డిబేట్ మొదలెట్టారు. కొందరు ఫన్ ఎమోజీస్‌తో నింపేశారు. అసలు ఆమె ఎవరు అంటూ తెగ సెర్చ్ చేస్తున్నారు. లిజ్ లాజ్ జర్మనీకి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్. సగం సౌతాఫ్రికాకు చెందిన మూలాలు కూడా ఉన్నాయి. ఎంఎస్సీ సైకాలజీ కంప్లీట్ చేసింది. వ్లోగర్, సింగర్‌గా తన ఇన్ స్టా ఐడీని పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ... ట్రావెల్ వ్లాగ్స్, లైఫ్ స్టైల్ కంటెంట్, మ్యూజిక్ వీడియోలు షేర్ చేస్తుంటుంది.ఆర్సీబీకి ఫ్యాన్స్ అంటూ తాజాగా ఓ వీడియోను తన ఇన్ స్టా స్టోరీలో పెట్టుకుంది. సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ అద్వైత్ వైద్య ఆమెతో ఫోటో షూట్ చేయగా ... వాటిని ఇన్ స్టాలో షేర్ చేశారు. ఇప్పటివరకూ లిజ్‌లాజ్‌కు దాదాపు 4.27 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. 274 పోస్టులు చేశారు. సాక్షాత్తూ భారత క్రికెట్ లెజెండ్ ఆమె పోస్టుకు లైక్ చేయడంతో ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు. లిజ్ లాజ్ జర్మనీకి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్. సగం సౌతాఫ్రికాకు చెందిన మూలాలు కూడా ఉన్నాయి. ఎంఎస్సీ సైకాలజీ కంప్లీట్ చేసింది. వ్లోగర్, సింగర్‌గా తన ఇన్ స్టా ఐడీని పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ... ట్రావెల్ వ్లాగ్స్, లైఫ్ స్టైల్ కంటెంట్, మ్యూజిక్ వీడియోలు షేర్ చేస్తుంటుంది. ఆర్సీబీకి ఫ్యాన్స్ అంటూ తాజాగా ఓ వీడియోను తన ఇన్ స్టా స్టోరీలో పెట్టుకుంది. సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ అద్వైత్ వైద్య ఆమెతో ఫోటో షూట్ చేయగా... వాటిని ఇన్ స్టాలో షేర్ చేశారు. ఇప్పటివరకూ లిజ్‌లాజ్‌కు దాదాపు 4.27 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. 274 పోస్టులు చేశారు. సాక్షాత్తూ భారత క్రికెట్ లెజెండ్ ఆమె పోస్టుకు లైక్ చేయడంతో ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు.



# నా రికార్డును వైభవ్ సూర్యవంశీ బద్దలు కొడతాడు

**గుజరాత్ టైటాన్స్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్**

టీమిండియా స్టార్ క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో అత్యంత కీలక విషయం క్లారిటీ అని వాషింగ్టన్ సుందర్ పేర్కొన్నారు. స్టేడియంలోకి వెళ్లే ముందే ప్రతి ఆటగాడికి తన బాధ్యత ఏంటో.. కెప్టెన్ తన నుంచి ఏం ఆశిస్తున్నాడో గిల్ చాలా స్పష్టంగా వివరిస్తాడని సుందర్ చెప్పుకొచ్చాడు. ఈ విధానం వల్ల ఆటగాళ్లపై ఒత్తిడి తగ్గి, ప్రశాంతంగా తమ సహజసిద్ధమైన ఆటను ఆడగలుగుతున్నారని పేర్కొన్నాడు.భారత క్రికెట్‌లో ప్రస్తుతం సెన్సేషన్‌గా మారిన బీహార్ యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ గురించి వాషింగ్టన్ సుందర్ గొప్పగా మాట్లాడాడు. టీ20 క్రికెట్‌లో భారత్ తరపున అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా తన పేరిట ఉన్న రికార్డును వైభవ్ సూర్యవంశీ బద్దలు కొట్టే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డాడు. వైభవ్ వయసు తక్కువైనా అతని ఆలోచనా విధానం, నైపుణ్యం చూస్తుంటే చాలా ఆశ్చర్యంగా ఉంటుందని, అతడు భవిష్యత్తులో టీమిండియాకు సుదీర్ఘ కాలం ఆడుతాడని వాషింగ్టన్ సుందర్ ఆశాభావం వ్యక్తం చేశాడు.



# చిరాగ్ పాశ్వాన్‌తో ఎలాంటి రిలేషన్ లేదు

**క్లారిటీ ఇచ్చిన నటి కంగనా రనౌత్**

కంగనా రనౌత్, చిరాగ్ పాశ్వాన్ ఆ ఇద్దరూ ఇప్పుడు ఫుల్ బిజీ అయ్యారు. పబ్లిక్ ఈవెంట్స్‌లో తరుచూ కనిపిస్తున్నారు. దీంతో కొందరు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆ ఎంపీలు ఇద్దరూ రొమాంటిక్ రిలేషన్‌లో ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫిల్మ్ స్టార్ , ఎంపీ కంగనా రనౌత్ క్లారిటీ ఇచ్చారు. ఆ రూమర్స్‌కు ఆమె చెక్ పెట్టారు. చిరాగ్ పాశ్వాన్ కేవలం ఫ్రెండ్ మాత్రమే అని ఆమె చెప్పారు. తమ మధ్య రొమాన్స్ లేదని కంగనా పేర్కొన్నది. తమ మధ్య చాన్నాళ్ల పరియం ఉందని, పదేళ్ల క్రితం ఇద్దరం కలిసి సినిమా తీశామని, ఒకవేళ తమ మధ్య ప్రేమాయణం సాగి ఉంటే, మాకు పిల్లలు పుట్టేవారని కంగనా రనౌత్ పేర్కొన్నది. పాశ్వాన్‌తో తన రిలేషన్ చాన్నాళ్ల నుంచి అలాగే ఉందన్నారు. ఒకవేళ తనకు రొమాన్స్ కావాలనుకుంటే, అది జరిగేదని, కానీ అలాంటిది ఏమీ లేదని, అది కేవలం ఫ్రెండ్లీ పరిచయం మాత్రమే అని, అతను కూడా ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వచ్చాడని, అందుకే తమ మధ్య పరిచయం కాస్త చనువుగా ఉంటుందని ఆమె అన్నారు. 2011లో రిలీజైన మిలే నా మిలే హమ్ చిత్రంలో కంగనా, చిరాగ్ పాశ్వాన్ కలిసి నటించారు. తన్వీర్ ఖాన్ ఆ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఆ తర్వాత ఇద్దరూ రాజకీయాల్లో రాణించారు. కానీ కంగనా అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. చివరిసారి ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో యాక్ట్ చేశారు.




# సంక్రాంతికి వస్తున్నాం.. నాకెంతో ప్రత్యేకం

విక్టరీ వెంకటేష్ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించడమే కాకుండా తాజాగా ప్రతిష్టాత్మక అవార్డును కూడా సొంతం చేసుకుంది. ముంబైలో జరిగిన ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డుల వేడుకలో అనిల్ రావిపూడి తెలుగు విభాగంలో 'ఉత్తమ దర్శకుడు' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా అత్యంత ప్రత్యేకమైనదని తెలిపాడు. కేవలం రూ.50 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, పెట్టిన పెట్టుబడికి ఆరు రెట్ల లాభాలను తెచ్చిపెట్టడం ఒక దర్శకుడిగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సినిమాకు కమర్షియల్ సక్సెస్‌తో పాటు విమర్శకుల ప్రశంసలు మరియు జాతీయ స్థాయి అవార్డు దక్కడం పట్ల అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేశారు.

# టీవీ చుట్టూ అల్లిన పల్లెటూరి కథ

టీవీలు అప్పుడప్పుడే ఊళ్లలోకి ప్రవేశిస్తున్న 90వ దశకం నేపథ్యంలో తిమ్మరాజుపల్లి అనే పల్లెటూళ్లో జరిగే కథ ఇది. శివరాత్రి వచ్చిందంటే ఊరి వాళ్లంతా కలిసికట్టుగా చందాలేసుకుని పండగ ఘనంగా జరిపించడం.. ఆ సాయంత్రం అద్దెకి తెచ్చుకున్న టీవీలో కొత్త సినిమాలు చూసి ఆనందించడం పరిపాటి. అలాంటి ఊళ్లోకి తొలిసారి సొంతంగా ఓ టీవీ కొనుక్కుని తెచ్చుకుంటాడు రాజప్ప (ప్రదీప్ కొట్టె). ఎప్పుడైతే ఆ ఇంట్లోకి టీవీ వచ్చిందో.. అప్పటి నుంచి ఊరి వాళ్ల బుల్లితెర వినోదాలకు రాజప్ప ఇల్లు చిరునామాగా మారిపోతుంది. ఆ ఊళ్లో చిల్లర దొంగతనాలు చేస్తూ గడిపేసే సతీష్ (సాయితేజ్) కూడా టీవీ చూడటానికని వచ్చి.. రాజప్ప చెల్లి శారద (వేద జలంధర్)తో ప్రేమాయణం సాగిస్తుంటాడు. ఓసారి ఈ ప్రేమ విషయం రాజప్పకి తెలియడంతో పెద్ద గొడవ జరుగుతుంది. సతీష్‌ని తీవ్రంగా అవమానించడంతో.. 'ఏ టీవీని చూసైతే విర్రవీగుతున్నావో దాన్ని లేకుండా చేస్తాన'ని సవాల్ విసురుతాడు. సరిగ్గా అదే రాత్రి రాజప్ప ఇంట్లో టీవీ దొంగతనం జరగడంతో ఆ నింద సతీష్‌పై పడుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? నిజంగా ఆ టీవీని ఎవరెత్తుకెళ్లారు? తనపై నింద తప్పని నిరూపించుకునేందుకు సతీష్ ఏం చేశాడు? ఊరి




పెద్దలిచ్చిన రెండు వారాల గడువు లోపల ఆ టీవీని.. అసలు దొంగల్ని తను కనిపెట్టాడా? లేదా? ఈక్రమంలో తనకెదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ. ఇప్పుడు అరచేతిలోకి వినోదాలు వచ్చేశాక టీవీ ప్రాధాన్యం ఎవరికీ పెద్దగా తెలియట్లేదు కానీ.. 80-90ల తరానికి టీవీ అంటే ఓ ఎమోషన్. బుల్లితరతో పెనవేసుకున్న అనుబంధాలు.. దాని చుట్టూ అల్లుకున్న జ్ఞాపకాలు బోలెడన్ని. ఈ 'తిమ్మరాజుపల్లి టీవీ'తో ఆ జ్ఞాపకాల్ని.. ఆ అనుబంధాల్ని మరోసారి గుర్తు చేసే ప్రయత్నం చేశాడు దర్శకుడు మునిరాజ్. మలయాళ సినిమాల్లోలా చాలా సింపుల్ లైన్‌పై నడిచే చిత్రమిది. ఈ కథ ప్రధానంగా ఓ టీవీ దొంగతనం చుట్టూ తిరుగుతుంటుంది. సింగిల్ లైన్ కథలతో ప్రేక్షకుల్ని రెండు గంటల పాటు థియేటర్లలో కూర్చోబెట్టడం అంత తేలికేం కాదు. కథలో బలమైన డ్రామా పండినప్పుడే అది సాధ్యం. ఈ విషయంలో 'తిమ్మరాజుపల్లి టీవీ' పాసైంది. దర్శకుడు ఈ కథకి ఎలాంటి కమర్షియల్ హంగులు జోడించకుండా చాలా నిజాయితీగా తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. ఆ ఊరివాళ్ల మనస్తత్వాల్ని.. అక్కడి సంస్కృతి, సంప్రదాయాల్ని పరిచయం చేస్తూ కథని ఆరంభించిన తీరు బాగుంటుంది. నాయకానాయికల ప్రేమకథ ఎప్పుడైతే రాజప్పకి తెలుస్తుందో.. అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. ఇక తన ఇంట్లో టీవీ దొంగతనానికి గురైనప్పటి నుంచి కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈక్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తెరపై కనిపించేదంతా కొత్త వాలళ్లైనా ప్రేక్షకులకు అదెక్కడా ఇబ్బందిగా అనిపించదు. నాయకా నాయికలతో పాటు తెరపై కనిపించే ప్రతి పాత్రా సహజమైన నటనతో గుర్తుండిపోతుంది. ఎల్లమ్మ పాత్రతో ఇచ్చిన ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. దర్శకుడు తాను అనుకున్న కథని నిజాయితీగా చెప్పడంలో విజయం సాధించాడు. దీన్ని పూర్తిగా ఓ ప్లలెటూరిలోనే చాలా సహజంగా తెరకెక్కించారు. కిరణ్ అబ్బవరం నిర్మాతగా తొలి ప్రయత్నంలో చాలా తక్కువ బడ్జెట్‌లో ఆహ్లాదభరితమైన సినిమా చూపించగలిగారు. పాటలన్నీ కథలో భాగంగా ఉన్నాయి. నేపథ్య సంగీతం సినిమాకి మంచి ఫీల్‌ని జోడించింది. విజువల్స్ ఆకర్షణగా నిలుస్తాయి.


# త్రివిక్రమ్‌తో ఎన్టీఆర్ మరో సినిమా



ఎన్టీఆర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో తన ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న తారక్, తన తదుపరి చిత్రాన్ని మాటల మాంత్రికుడు శ్రీనివాస్‌తో చేయనున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆధ్యాత్మికత, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో కూడిన విభిన్న కథాంశంతో తెరకెక్కనుంది. ముఖ్యంగా కుమారస్వామి నేపథ్యం ఉండబోతుందని, విజువల్ వండర్‌గా మలచడానికి త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం టైటిల్. సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. టైటిల్‌ను బట్టి చూస్తే, ఈసారి ఎన్టీఆర్‌ను మరింత ఉగ్రరూపంలో, శక్తివంతమైన పాత్రలో చూపించే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రెండు సినిమాలకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ రావొచ్చని ఫిలింనగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఒకే రోజు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటనతో పాటు, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోని 'డ్రాగన్' నుంచి కూడా అప్డేట్ వచ్చే అవకాశం ఉందట. ఈ డబుల్ అనౌన్స్‌మెంట్స్ ఎన్టీఆర్ అభిమానులకు నిజమైన పండుగలా మారనుండడం ఖాయం. ఒకవైపు భారీ యాక్షన్ డ్రామా, మరోవైపు ఆధ్యాత్మిక బ్యాక్‌డ్రాప్‌లో విజువల్ గ్రాండియర్ ఇలా రెండు విభిన్న జానర్లలో సినిమాలు చేయడం ద్వారా తారక్ తన గ్లోబల్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేస్తున్నాడు. మొత్తంగా ఎన్టీఆర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నాడని చెప్పాలి. వరుసగా భారీ ప్రాజెక్టులు, స్టార్ డైరెక్టర్లతో కాంబినేషన్లు, విభిన్న కథలు అన్నీ కలిసి టాలీవుడ్‌లో మరో సెన్సేషన్ సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ సినిమాలు ప్రేక్షకులను ఎలా అలరిస్తాయో చూడాలి.

# అల్లు అర్జున్ రాకాలో షారూఖ్ ఖాన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ కమర్షియల్ డైరెక్టర్ అట్లీ కలయికలో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రాకా' పై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను మరింత పెంచుతూ తాజాగా ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అట్లీ ఇప్పటికే షారుఖ్‌తో 'జవాన్' వంటి భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. అదే చొరవతో 'రాకా'లో ఒక కీలకమైన అతిథి పాత్ర కోసం షారుఖ్‌ను అడిగారని, అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. అల్లు అర్జున్ స్టైలిష్ యాక్షన్, అట్లీ టేకింగ్, దానికి తోడు షారుఖ్ ఖాన్ చరిష్మా తోడైతే ఈ చిత్రం గ్లోబల్ లెవల్‌లో రికార్డులు సృష్టించడం ఖాయమని మేకర్స్ భావిస్తున్నారు. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com